నవ లోగిలికి... చంద్ర తోరణం



రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

న్యూస్‌టుడే, తుళ్లూరు

శుభ తరుణమిది... కోట్లాది మనసులు అభిలషించిన శుభ ఘడియలివి.. రాజధాని అమరావతికి పునఃప్రాణ ప్రతిష్ఠ చేసిన అపురూప సన్నివేశమిది..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీడ్ యాక్సెస్ రహదారి పక్కన సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయ పనులను శనివారం ప్రారంభించడం ద్వారా కొత్త అధ్యాయానికి తెర తీశారు. దృఢమైన సంకల్పంతో ఎంతటి లక్ష్యాన్నైనా సాధించొచ్చని, సంపద సృష్టించడానికి డబ్బు అవసరం లేదని.. మంచి ఆలోచన ఉంటే చాలని పిలుపునిచ్చిన ఆయన అమరావతి నిర్మాణానికి శుభారంభం చేశారు. రాజధాని ప్రాంత మ్యాపులను పరిశీలించిన అనంతరం రైతులనుద్దేశించి మాట్లాడారు. అంతకుముందు ఆయనకు రైతులు ఎదురేగి ఉత్సాహంగా అభివాదం చేశారు. చంద్రబాబు చిరునవ్వుతో అన్నదాతలకు నమస్కరించారు. సమావేశంలో అమరావతి అభివృద్ధిపై సీఎం స్పష్టమైన విధానాలు ప్రకటించడంతో రాజధాని రైతులు కరతాళ ధ్వనులు చేశారు. ఈ కార్యక్రమానికి రాజధాని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, రైతు కూలీలు, నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. ఏడీసీ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి, జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి, ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

మేటి నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం..

- పొంగూరి నారాయణ, పురపాలక శాఖ మంత్రి

ప్రపంచంలో టాప్ 5 నగరాల్లో ఒకటిగా అమరావతిని అభివృద్ధి చేస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు మీద నమ్మకంతో 34 వేల ఎకరాలను రైతులు ఇచ్చారు. అప్పట్లో రూ.48 వేల కోట్లతో అమరావతి పనులు ప్రారంభిస్తే.. జగన్ ప్రభుత్వం రాజధానిని నాశనం చేయాలని చూసింది. ఆ చిక్కులు, సమస్యలు, సాంకేతిక ఇబ్బందులను అధిగమిస్తాం. పనుల ప్రారంభానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. డిసెంబరు ఆఖరులోపు పనులకు టెండర్లు పిలవడం పూర్తి చేస్తాం. రైతులకు కౌలు ఇస్తాం.



పూజ చేస్తున్న సీఎం చంద్రబాబు. పక్కన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే శ్రావణకుమార్, సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్ తదితరులు



సీఆర్డీఏ కార్యాలయ పనుల వివరాలను చిత్ర ప్రదర్శన ద్వారా సీఎంకు వివరిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ భాస్కర్

ఇక జెట్ స్పీడే: చంద్రబాబు, ముఖ్యమంత్రి

కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు జెట్ స్పీడ్‌తో చేపడతాం. రాష్ట్ర విభజనతో కట్టుబట్టలతో హైదరాబాద్ నుంచి వచ్చేశాం. నూతన రాష్ట్ర రాజధాని నిర్మాణానికి భూసమీకరణకు పిలుపునిస్తే... కొద్ది రోజుల్లోనే 34,241 ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. రాష్ట్రానికి రాజధాని ఉండాలన్న సంకల్పంతో అమరావతికి భూములిచ్చిన అన్నదాతలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. గత వైకాపా ప్రభుత్వం పోలీసు పాలనతో రైతులపై అక్రమ కేసులు పెట్టింది. అడుగడుగునా హింసించింది.

ఇది శుభపరిణామం

- భాస్కర్, సీఆర్డీఏ కమిషనర్

అమరావతి పనుల పునఃప్రారంభం శుభపరిణామం. రానున్న మూడేళ్లలో రాజధానిలో రహదారులు, భవనాలు, శాసనసభ, సచివాలయం, హైకోర్టు కట్టడాలను పూర్తి చేస్తాం. అమరావతికి, ఇక్కడ పెట్టుబడి పెట్టినవారికి మంచి రోజులొచ్చాయి. నాలుగు నెలల్లోనే ఇక్కడ సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయ భవనం నిర్మిస్తాం. సీఆర్డీఏ, ఏడీసీ, పురపాలక, పలు శాఖలు వచ్చేస్తాయి.

ప్రపంచ స్థాయి నగరంగా...



రాజధాని నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పునఃప్రారంభించడంతో అమరావతికి కొత్త కళ వచ్చింది. అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని భావిస్తున్నాం. చంద్రబాబునాయుడి సారథ్యంలో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా గుర్తింపు పొందుతుంది.

- పువ్వాడ సుధాకర్, అమరావతి ఐకాస కన్వీనర్, తుళ్లూరు.

స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తారు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047తో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, పోలవరం, రహదారుల అభివృద్ధితో రాష్ట్రం ప్రగతి పథాన పయనించడం ఖాయం.

- మైనేని గిరిజ, రాజధాని రైతు, దొండపాడు

ఉపాధి అవకాశాలొస్తాయి



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సారథ్యంలో అమరావతి నిర్మాణం నిరాటంకంగా సాగుతుంది. దీనివల్ల స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో పనుల్లేక ఇబ్బందిపడ్డ కార్మికులకు ఉపశమనం లభిస్తుంది.

- బండ్ల పట్టాభిరామయ్య, రాజధాని రైతు, తుళ్లూరు.

ఆ కార్యాలయంతో రైతులకు మేలు



రాజధానిలో సువిశాలమైన సీఆర్డీఏ కార్యాలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరగడానికి దోహదపడుతుంది. సమస్యలను తెలియజేయడానికి విజయవాడ వెళ్లే అవసరం లేకుండా ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తుంది.

- కొమ్మినేని వరలక్ష్మి, రైతు, మందడం

వరి సాగు.. ఈసారి బాగు..

గతేడాదికంటే 4,614 హెక్టార్లలో అధికం ✦ రైతులకు అక్కరకొచ్చిన తక్షణ సాయం

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

వైకాపా ప్రభుత్వ హయాంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శివారు వరకు సాగు నీరు అందిస్తామని చెప్పడమే కానీ ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో అనేక ప్రాంతాల్లో పొలాలకు నీరు అందక బీడుగా వదిలేయాల్సిన దుస్థితి దాపురించింది. దీంతో సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోయింది. ఈ సారి ఖరీఫ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలతో రైతులు గత ఖరీఫ్‌కంటే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేయగలిగారు. ప్రధానంగా వరి ఎక్కువగా సాగు అవడంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

4,614 హెక్టార్లు అధికం

గతేడాదితో పోల్చితే ఈ ఖరీఫ్ ప్రారంభం నుంచి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. నారుమళ్లు పోసిన సమయంలో కురిసిన వర్షాలు, నాట్లు వేసిన తరువాత వచ్చిన వరదతో జిల్లాలో వేల ఎకరాలు ముంపు బారిన పడ్డాయి. అయినా ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో శివారు భూముల వరకు సాగు చేయగలిగారు. దీంతో గతేడాది కంటే సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఖరీఫ్‌లో 1,46,425 హెక్టార్లలో వివిధ పంటలు సాగైతే ఈ ఏడాది సెప్టెంబరు నెలాఖరు వరకు నమోదైన గణాంకాల ప్రకారం 1,51,039 హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి.

పంటలు	సాధారణం	గత ఖరీఫ్	ఈ ఏడాది
వరి	1,65,789	1,41,634	1,47,324
మొక్కజొన్న	112	33	52
పెసర	04	03	01
మినుము	1,135	775	868
వేరుశనగ	765	642	491
పత్తి	300	232	310

వివరాలు.. హెక్టార్లలో

గతేడాదికంటే 4,614 హెక్టార్లలో అదనంగా సాగవడం విశేషం. జిల్లాల్లో సాగయ్యే పంటల్లో అధిక విస్తీర్ణంలో వరి ఉంటుంది. వరి గత ఖరీఫ్‌లో 1,41,634 హెక్టార్లలో సాగైతే ఈ ఏడాది 1,47,324 హెక్టార్లలో సాగైంది. 5,690 హెక్టార్లలో అదనంగా సాగవడం గమనార్హం. వేరుశనగ, ప్రత్తి మినహా అన్ని పంటలు గతేడాదికంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగయ్యాయి.

శివారుకు నీరు..

ప్రకృతి పగబట్టినట్లు వ్యవహరించినా ప్రభుత్వం అన్నదాతలను అన్ని విధాలుగా ఆదుకుంది. వర్షాలతో వెద పద్ధతిలో సాగు చేసిన పొలాలతో పాటు నారు మళ్లు మునిగిపోయాయి. ఆ సమయంలో ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయశాఖ మండలాలవారీగా వివరాల సేకరించి మళ్లీ నారు మళ్లు పోసుకునేందుకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేసింది. ఇటీవల వచ్చిన వరదలు, వర్షాల కారణంగా వ్యవసాయ పంటలు నష్టపోయిన రైతులకు రూ.56.70 కోట్లు, ఉద్యాన పంటలకు రూ.10.42 కోట్లు సాయం అందించారు. ఇలా ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో సెప్టెంబరు నెలాఖరు వరకు వివిధ ప్రాంతాల్లో వరినాట్లు వేశారు. శివారు ప్రాంత భూములు సైతం సాగు జరిగేలా చర్యలు తీసుకోవడంతో విస్తీర్ణం పెరిగింది.



బందరు మండలం చిట్టిపాలెంలో పరిధిలో ఈత దశకు చేరిన పొలాలు

వైకాపా పాలనలో బీడుగా..

★ గత వైకాపా ప్రభుత్వ హయాంలో పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలంలో అనేక మంది శివారు భూములు కలిగిన రైతులు సాగుకు నీరు అందక పొలాలను బీడుగా వదిలేశారు. ★ బందరు మండలం పెదపట్నంతో పాటు జిల్లాలోని నాగాయలంక, కోడూరు తదితర మండలాల్లో రైతులు తమ పొలాలు బీడుగా వదిలేసిన ఉదంతాలు ఉన్నాయి. వరదల కారణంగా దెబ్బతిన్న పంటలను సైతం రైతులు ఎరువులు చల్లుకుని కాపాడుకునే ప్రయత్నం చేస్తుండగా ఇంకొందరు దెబ్బతిన్న పొలాల్లో మళ్లీ నాట్లు వేశారు. ఇలా జిల్లా వ్యాప్తంగా సాగు విస్తీర్ణం పెరగడంతో అన్నదాతల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

రీ సర్వేలో.. ఏమార్చేశారు!

127 మంది ఆక్రమణ చెరలో దుర్గగుడి భూములు



కొన్న వారిలో ఆందోళన.. క్రమబద్ధీకరణ యత్నాలు

ఈనాడు, అమరావతి

'విజయవాడ పరిధిలో పాత సర్వే నెంబరు 118.. కొత్త సర్వే నెంబరు 112లో భూమి ఆర్ఎస్ఆర్ (రీసర్వే సెటిల్‌మెంటు రిజిస్టర్)లో 'కనకదుర్గం సంవత్సరంలో అయిదు రోజులు' అని వర్గీకరించి ఉంది. 1964లో టౌన్ సర్వే రికార్డు ప్రకారం రెవెన్యూ వార్డు 14 బ్లాక్ నెంబరు 15లో ఎన్‌టీఎస్ నెంబర్లు 1-20 వరకు, బ్లాక్ నెంబరు 16లో ఎన్‌టీఎస్ 1, 2, 3గా నమోదయ్యాయి. ఇవి ప్రైవేటు భూమి ఆంధ్రా సిమెంట్ కర్మాగారంగా వర్గీకరించి ఉంది. ఆర్ఎస్ఆర్, టీఎస్ఆర్, ప్రస్తుతం అక్కడ ఇంటి నెంబర్లు, యజమానులు, అసెస్‌మెంట్ నెంబరు (ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను) వివరాలు పొందుపరిచాం. తదుపరి చర్యలు తీసుకోగలరు.' - విజయవాడ నగరపాలక కమిషనర్ ధ్యానచంద్ర (3.10.24న) కలెక్టర్‌కు రాసిన లేఖ సారమిదీ.

దుర్గగుడికి చెందిన రూ.200 కోట్ల విలువైన 11.54 ఎకరాలు మాయంపై 'ఈనాడు' వరుస కథనాలతో వెలుగులోకి తేగా.. ఆ గుట్టు తేల్చే దస్త్రం కదులుతోంది. ఒకప్పుడు దేవస్థానం భూములు క్రమేపీ పట్టా భూములుగా మారి... ప్రైవేటు లే ఔట్ వెలసి స్థిరాస్తి వ్యాపారం జరిగింది. ప్రస్తుతం ఇది వెలుగు చూడగా స్థలాలు కొన్న వారిలో కలవరం మొదలైంది. భూ యాజమాన్య హక్కులకు ఆర్ఎస్ఆర్ ప్రామాణికం కావడంతో దేవదాయ శాఖ భూములను పట్టణ రీసర్వే జరిగినప్పుడే ఎన్‌టీఎస్ నెంబర్లుగా మార్చేసి అమ్మేశారు. నగరపాలిక రికార్డులను కలెక్టర్‌కు ఇచ్చినా.. రెవెన్యూ రికార్డులను బయటపెట్టలేదు. ఈభూముల్లో బహుళ అంతస్తులు, విలాస భవనాలు వెలవగా.. చాలామంది వ్యాపారులు, ఐఏఎస్ అధికారులే యజమానులు. మరోవైపు నగదు చెల్లించి ఈ భూములను క్రమబద్ధీకరించుకునే యత్నాలు ప్రారంభించారు.

దేవదాయ శాఖ, దుర్గగుడి అధికారులు పట్టించుకోక భూముల గుర్తింపు ఓ పట్టాన జరగలేదు. ఆర్ఎస్ఆర్ ప్రామాణికంగా దుర్గగుడి భూములుగా గుర్తించి సామాజిక కార్యకర్త కృష్ణారావు దరఖాస్తు చేసే వరకు ఆలయ అధికారులకే తెలీదు. తర్వాత కూడా వారు పరిరక్షణకు ఆసక్తి చూపలేదు. దీనిపై నిరంతర అనుశీలనతో నగరపాలిక, మండల రెవెన్యూ అధికారులు భూములను గుర్తించి సర్వే చేశారు. వీటిని ముందుగా నిషేధిత జాబితాలో చేర్చాలని అప్పటి కలెక్టర్, జేసీ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించినా ఫలితం లేదు. రెవెన్యూ అధికారుల నుంచి వివరాలు వస్తేనే రిజిస్ట్రేషన్లు ఆపేస్తామని సబ్‌రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఎట్టకేలకు సర్వే పూర్తవగా పాలిక రికార్డులోనే వర్గీకరణ మారి ప్రైవేటు భూమిగా మార్చారని తేల్చారు.

వాళ్లందరి పేర్లతో..

దుర్గగుడి భూములు 11.54 ఎకరాలు 127 మంది పేర్లతో నగరపాలికలో అసెస్‌మెంటు చేసి ఉన్నాయి. వీటిలో రహదారులూ ఉన్నాయి. మొదట ఆంధ్రా సిమెంట్ కర్మాగారంగా నమోదైంది. తర్వాత 2004లో లే ఔట్‌గా మార్చి నివేశన స్థలాలు చేశారు. సర్వేనెంబరు 112లో (పాత సర్వేనెంబరు 118) లెక్క తీయగా లోటస్ ల్యాండ్ మార్క్ ప్రాంతంగా ఉందని తేల్చారు. ఎల్పీ నెంబరు 11/2004, రివైజ్డ్ ఎల్పీ నెంబరు 4/2006గా గుర్తించారు. రీసర్వే నెంబరు 112లో భూమి ఆర్ఎస్ఆర్‌లో కనకదుర్గం సంవత్సరంలో అయిదు రోజులు కాపుగా నమోదైంది. 1964లో టౌన్ సర్వే రికార్డు దఖలా రెవెన్యూ వార్డు నెంబరు 14లో బ్లాకు నెంబరు 15గా ఉన్నాయి. ఎన్‌టీఎస్ నెంబర్లు 1-20 వరకు, వార్డు నెంబరు 14 బ్లాకు నెంబరు 16లో ఎన్‌టీఎస్ నెంబర్లు 1, 2, 3గా ఉన్న వాటి ఇంటింటి సర్వే చేశారు. ఆక్రమణదారుల వివరాలను, ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను జతపరిచి వీఎంసీ కమిషనర్ కలెక్టర్‌కు నివేదించారు. దీంతో ఈ సర్వే నెంబర్లను నిషేధిత జాబితాలో చేర్చి తదుపరి చర్యలు తీసుకునే వీలుంది.

కీలక శాఖలతో సంప్రదిస్తున్నాం

ఈ వ్యవహారం 2023 డిసెంబరులో జి.కృష్ణారావు దరఖాస్తు ద్వారా మా దృష్టికి వచ్చింది. కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లో దస్త్రాలు, ఐఎఫ్ఆర్ కోసం మా సిబ్బంది వెళ్లగా లభించలేదు. ఈ భూములను దేవదాయశాఖవిగా నిషేధిత జాబితాలో చేర్చాలని మళ్లీ కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. ఈ అర్జీని మరోసారి దేవదాయ శాఖకు కలెక్టర్ పంపారు. దీనిపై న్యాయసలహా తీసుకోగా దేవాలయ ఆస్తుల రిజిస్టర్‌లోనూ, నిషేధిత జాబితాలోనూ చేర్చాలని సూచించారు. మరోసారి కృష్ణారావు దరఖాస్తుపై జేసీకి ఫిర్యాదు చేయగా.. మాకు నోటీసులు అందాయి. దీనిపై విచారణకు హాజరై సర్వే చేయాలని కోరాం. రెవెన్యూ, జిల్లా దేవదాయ, మున్సిపల్ అధికారులతో సంప్రదిస్తున్నాం.

- రామారావు, ఈవో

డ్రోన్ షోకు పటిష్ఠ ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ నిధి మీనా, సీపీ రాజశేఖరబాబు

కృష్ణలంక, భవానీపురం: రాష్ట్రాన్ని డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం ఈ నెల 22, 23న అమరావతి డ్రోన్ సదస్సు నిర్వహిస్తోందని, 22న సాయంత్రం 6.30 నుంచి 8 గంటల వరకు కృష్ణా నది తీరాన కల్చరల్ ఈవెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధిమీనా సూచించారు. డ్రోన్ సదస్సు - షోపై శనివారం కలెక్టరేట్‌లో సీపీ ఎస్వీ రాజశేఖర్‌బాబు, ఉన్నతాధికారులతో కలిసి ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళగిరిలో సీకే కన్వెన్షన్‌లో ఈ నెల 22, 23న సదస్సు జరుగుతుందని, 22న సాయంత్రం పున్నమి ఘాట్-బబ్బూరి గ్రౌండ్స్‌లో కల్చరల్ ఈవెనింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 5 వేలకు పైగా డ్రోన్లతో భారీ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు.. వి-అన్‌బీటబుల్, లేజర్ బీమ్ షో, బాణసంచా కాల్చడం, మ్యూజిక్ బ్యాండ్ తదితర ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ, డ్రోన్ సమ్మిట్, షో విజయవంతానికి సమష్టి కృషి అవసరమన్నారు. సీపీ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, వీవీఐపీ, వీఐపీ, జనరల్ పబ్లిక్ వారీగా పార్కింగ్, బారికేడింగ్‌పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. వీఎంసీ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, డీఆర్వో శ్రీనివాసరావు, డీసీపీ ఉదయరాణి, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ✸ పున్నమి ఘాట్ వద్ద డ్రోన్ షో ఏర్పాట్లను అధికారులు శనివారం పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు వస్తారనీ.. నిరంతర విద్యుత్తు, తాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వసతి, తదితరాలపై దృష్టి సారించాలన్నారు. గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉండాలన్నారు.

పవన్ ఆదేశాలు.. పనులకు అనుమతులు

- గుడివాడలో రక్షిత నీటి సరఫరాకు చర్యలు
- 43 గ్రామాల్లో నీటి పరీక్షలు పూర్తి
- నందివాడలో రూ.91 లక్షలతో నీటి శుద్ధి పనులు
- ఎమ్మెల్యే వెనిగండ్ల వినతికి స్పందన



గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల కష్టాలను సావదానంగా వినడం, వెంటనే వాటికి పరిష్కారం చూపడం చిత్తశుద్ధిగల నేతల లక్షణం. ఇదే రీతిలో ప్రజా సమస్యలపై తక్షణం స్పందించారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. గుడివాడలో 43 గ్రామాల్లో తాగు నీటి సమస్య ఉందని, కలుషిత నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇటీవల కంకిపాడులో జరిగిన పల్లెపండగ సభలో బాటిళ్లు చూపి పవన్‌కు వివరించారు. వెంటనే ఆయన స్పందించి ఆ సమస్యల శాశ్వత పరిష్కార దిశగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రోజుల వ్యవధిలోనే అన్ని గ్రామాల్లో తాగు నీటిని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో ల్యాబ్‌లలో నీటి నమూనాలకు పరీక్షలు చేయించారు. నివేదికలను బట్టి సమస్యలను గుర్తించి వెంటనే కార్యాచరణ పనులు ప్రారంభించారు. ✶ నందివాడ మండలంలోని 12 పనులు గుర్తించి తాగునీటిని శుద్ధి చేయడానికి ఆయా గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల నిర్మాణం, మరమ్మతుల కోసం రూ.91 లక్షలు కేటాయించారు. ✶ మిగిలిన తాగునీటి సమస్యలున్న గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం ఫిల్టర్ బెడ్లను తక్షణం బాగుచేయడానికి పనులు ప్రారంభించాలని పవన్ కల్యాణ్ గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులకు ఆదేశించారు. ✶ గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో తాగనీటి సమస్య ఉన్న గ్రామాలపై దృష్టి సారించారు. పరిష్కారానికి కావాల్సిన పనులను అంచనా వేసి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రథమ ప్రాధాన్యంగా సమస్య తీవ్రంగా ఉన్న నందివాడ మండలంలోని పోలాసివారిపాలెం, లక్ష్మీనరసింహపురం, జనార్ధనపురం దళితవాడ, కుదరవల్లి, పెదవిరివాడ, పొణుకుమాడు, వెన్ననపూడి, రామాపురం, ఇలపర్రు, నందివాడ గ్రామాల్లో ఫిల్టరు బెడ్లు, నీటి సరఫరాలో ఎలాంటి లోపాలు రాకుండా అవసరమైన పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. వెంటనే కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ నిధులు మంజూరు చేశారు. ✶ ఎమ్మెల్యే రాము ప్రజా సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లగానే ఆయన స్పందించిన తీరుకు ప్రజలు పవన్‌కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

గత ప్రభుత్వ బకాయిలు చెల్లించండి



మాట్లాడుతున్న విద్యాసాగర్. వేదికపై ప్రతినిధులు

విజయవాడ: గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించాలని ఏపీ ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లో సంఘం నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ భేటీలో మాట్లాడారు. గత ప్రభుత్వ అలసత్వంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఆరు విడతల కరవు భత్యం బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ ఖాతాల్లో దాచుకున్న డబ్బు నుంచి రుణాలు మంజూరు చేయడం, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించడంలో తీవ్ర జాప్యం చేశారని ఆరోపించారు. డీఏ బకాయిలు, సీపీఎస్ రద్దుపై ఉద్యమం చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పింఛనర్లపై కేసులు పెట్టిందని మండిపడ్డారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని చెప్పారు. నూతన ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించడం హర్షణీయమన్నారు. ఉద్యోగులతో స్నేహపూర్వకంగా ఉంటోందని పేర్కొన్నారు. ఐకాస పిలుపు మేరకు ఒక రోజు వేతనం మొత్తం రూ.120 కోట్లను సీఎం సహాయ నిధికి విరాళంగా అందజేసిన ఉద్యోగులను అభినందించారు.

మహిళా ప్రాంఘనం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామీణ మహిళలకు అండ నిమ్మకూరు మహిళా ప్రాంగణం

దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్వస్థలమైన జిల్లాలోని పామర్రు మండలం నిమ్మకూరు మహిళా ప్రాంగణం.. వనితల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తోంది. ప్రస్తుత జీవన విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పురుషులతో పాటు మహిళలు కూడా శ్రమించాల్సిన అవసరం ఏర్పడింది. దీనిని గుర్తించిన ప్రభుత్వం వారిలో ఆత్మ విశ్వాసం పెంపొందించి వారు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతోంది. ఈ క్రమంలో ఇటీవల గత నెల 23వ తేదీ నుంచి 18-35 ఏళ్ల కలిగి పదో తరగతి చదివిన 30 మంది మహిళలకు గార్మెంట్స్ కట్టర్‌పై ఉచితంగా శిక్షణ ఇస్తుండగా.. ఈ నెల 22తో తరగతులు పూర్తి కానున్నాయి. శిక్షణ తరగతులు ప్రాంగణం జిల్లా అధికారిణి జుబేదా పర్వీన్ ఆధ్వర్యంలో పోహిత శిక్షకురాలిగా వ్యవహరిస్తుండగా.. శిక్షణ పూర్తయ్యాక మహిళలకు అర్హత ధ్రువపత్రాలు అందించనున్నారు. దీంతో భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు దోహదపడనుంది. ఈ నేపథ్యంలో శిక్షణ పొందుతున్న మహిళలు ఏమంటున్నారో వారి మాటల్లో..



తర్ఫీదు ఇస్తున్న శిక్షకురాలు



శిక్షణలో నిమగ్నమైన మహిళలు

34 ఏళ్లలో 25 వేల మంది..

నిరుపేదలు, వితంతువులు, అభాగ్యులు 25 వేల మంది మహిళలకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో తర్ఫీదు ఇచ్చారు. టైలరింగ్, ఊలు నిట్టింగ్, బుక్ బైండింగ్ అండ్ ప్రింటింగ్, బేకరీ, బనియన్ మేకింగ్, జరీ ఎంబ్రాయిడరీ, లేస్ మేకింగ్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఆక్వా కల్చర్, టై అండ్ డై బ్లాక్ ప్రింటింగ్, కలంకారీ, బేసిక్‌సూయింగ్ మిషన్ ఆపరేటర్, డీటీపీ, స్క్రీన్ ప్రింటింగ్, ఆఫీస్ మేనేజ్‌మెంటు కోర్సు, కంప్యూటర్ అప్లికేషన్స్ క్యాంటీన్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్, లీఫ్ ప్లేట్ మేకింగ్, తేనెటీగల పెంపకం, ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్, సెల్ఫ్ ఎంప్లాయిడ్ టైలర్ ట్రైనింగ్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చారు.

స్థాపించిన సంవత్సరం: **1990** | విస్తీర్ణం: **7.66** ఎకరాలు
కృషి చేసిన వారు: **అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్**
2014-15- 2019-20(తెదేపా హయాం)లో శిక్షణ పొందినవారు: 767
2019-20 నుంచి 2023-24 (వైకాపా హయాం)లో 362

ఎంతో ఉపయోగం



జీఎన్ఎం నర్సింగ్ చేశా. నా భర్త మచిలీపట్నంలో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. మాకు ఇద్దరు సంతానం. ఉద్యోగం నిమిత్తం సర్టిఫికెట్ అవసరమైంది. ఇక్కడ గార్మెంట్స్ కట్టర్‌పై ఉచితంగా శిక్షణ ఇస్తున్నారని తెలుసుకుని చేరా. మహిళలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. శిక్షణ బాగా ఇస్తున్నారు. ఓపికతో సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఇలాంటివి మహిళలకు వరమనే చెప్పాలి. - **రావి అనూష, నిమ్మకూరు**

ఖాళీగా ఉండే కంటే ఇలాంటివే మేలు..



నేను ఎంబీఏ విద్యాభ్యాసం చేశా. వివాహం కావడంతో గృహిణిగా ఉంటున్నా. భర్త ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నారు. మాకు ఇద్దరు సంతానం. ప్రస్తుతం ఖాళీగా ఉండడంతో ఏదో ఒకటి నేర్చుకోవాలనిపించింది. ఇక్కడ వస్త్రాల గార్మెంట్స్ కట్టర్‌పై పట్టు సాధించా. సొంతంగా వ్యాపారం ప్రారంభించాలని అనుకుంటున్నా. ఇంటి వద్ద ఖాళీగా గడిపే కంటే ఇలాంటివి నేర్చుకుంటే ఆర్థికంగా ఎదగవచ్చు. - **గుండాబత్తుల దుర్గాదేవి, అవురుపూడి**

త్వరలో మేకప్ ట్రైనర్‌పై శిక్షణ తరగతులు



గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధితో ప్రోత్సాహం అందించాలనే తలంపుతో ప్రభుత్వం ఇలాంటి ఉచిత శిక్షణలను ఇప్పిస్తోంది. మహిళలు వాటిని గుర్తించి అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకుంటే మహిళలు తాము ఎదగడంతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పించవచ్చు. అలాగే ఆర్థికంగా ఎదగవచ్చు. ఆ దిశగా ఆలోచించాలి. సమయం ఎంతో విలువైనది. ఎట్టిపరిస్థితుల్లోనూ వృథా చేయకూడదు. త్వరలో ఈ మహిళా ప్రాంగణంలో మేకప్ ట్రైనర్‌పై ఉచిత శిక్షణ తరగతులు అందుబాటులోకి రానున్నాయి తెలియజేస్తాం.
- **ఎస్.జుబేదా పర్వీన్, జిల్లా అధికారిణి**

దివ్యాంగుల పాఠశాలపై విచారణ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం దావాజీగూడెంలో ఓ ప్రైవేట్ మానసిక దివ్యాంగుల పాఠశాల, డీఎడ్ కళాశాల నిర్వాహకులు ఎస్. వెంకట్రావుపై ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామస్థుడు లంకపల్లి ఎంకోజీ చేసిన ఫిర్యాదు మేరకు ఆయా పాఠశాల, కళాశాలలను గుడివాడ డీవైఈవో నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ శనివారం చేపట్టింది. ఫిర్యాదుదారుడు, నిర్వాహకుల నుంచి పూర్తి వివరాలు సేకరించిన కమిటీ సభ్యులు డీఈవోకు నివేదిక సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఓ ఉపాధ్యాయ సంఘ నాయకుడు, వ్యాయామోపాధ్యాయుడితో కలిసి విద్యాశాఖ ఉన్నతాధికారి తమకు ఎటువంటి సంబంధం లేని ఏలూరు జిల్లా వ్యక్తితో ఫిర్యాదు చేయించి వేధింపులకు పాల్పడుతున్నట్లు ఎస్.వెంకట్రావు ఆరోపించారు. విద్యాశాఖలో సీఎంఆర్‌టీగా పనిచేస్తున్న వెంకట్రావును సర్వీస్ నుంచి తొలగించిన సంగతి తెలిసిందే.

మాతాశిశు మరణాల నివారణకు కృషి

కలెక్టరేట్ (మచిలీపట్నం): జిల్లాలో మాతా, శిశు మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డీకే బాలాజీ వైద్యారోగ్యశాఖ అధికారులకు స్పష్టం చేశారు. మాతా, శిశు మరణాలపై శనివారం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబరు వరకు చోటుచేసుకున్న మూడు మాతృ మరణాలకు సంబంధించిన కారణాలపై వివరణ కోరారు. ఏఎన్ఎంలు, క్షేత్రస్థాయి సిబ్బంది 12 వారాల లోపే గర్భవతుల నమోదు ప్రక్రియ పూర్తిచేయాలన్నారు. ఆసుపత్రుల్లోనే కాన్పులయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఎంహెచ్‌వో డా.గీతాబాయి, డీసీహెచ్ఎస్ డా. శ్రీనివాస్, డా. శ్రావణ్‌కుమార్, పలువురు వైద్యులు సమావేశంలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న గాలింపు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : తోట్లవల్లూరు కృష్ణా నది పాయలో శుక్రవారం మధ్యాహ్నం గల్లంతైన జగన్నాథం మూర్తి(35) ఆచూకీ లభించలేదని ఎస్సై అర్జునరాజు శనివారం తెలిపారు. పమిడిముక్కల సీఐ చిట్టిబాబు ఆధ్వర్యంలో విజయవాడ నుంచి 15 మంది ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారని తెలిపారు. ఆదివారం కూడా గాలింపు చర్యలు చేపడతామని తెలిపారు.



గల్లంతైన జగన్నాథంమూర్తి

మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు

కూచిపూడి, న్యూస్‌టుడే: యువతకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించడమే కాకుండా వాటి బారిన పడకుండా కాపాడటమే లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అన్నారు. మొవ్వ క్షేత్రయ్య కల్యాణ మండపంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా పరిపాలనా యంత్రాంగం సంయుక్తంగా ఏర్పాటు చేసిన న్యాయ సేవల శిబిరాన్ని జ్యోతి వెలిగించి ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సమాజంలో ఇటువంటి రుగ్మతలు పోవాలంటే తల్లిదండ్రుల బాధ్యత ప్రధానమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలో 600 నుంచి 700 వందల వరకు కేసులు మాదక ద్రవ్యాలకు సంబంధించినవి కాగా.. అందులో కళాశాలలు, ఇంజినీరింగ్ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని, ప్రస్తుతం అది పాఠశాల స్థాయికి కూడా విస్తరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ డి. కె. బాలాజీ మాట్లాడుతూ మన వివాదాలు, సమస్యలు పరిష్కరించుకునేందుకు న్యాయసేవా శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎస్పీ ఆర్. గంగాధర రావు మాట్లాడుతూ నూతన చట్టాలు మహిళల పరిరక్షణకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. వి. రామకృష్ణయ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు ఆరు న్యాయ సేవా శిబిరాల ద్వారా పలు ప్రభుత్వ పథకాల కింద లబ్ధిదారులకు రూ. 232 కోట్ల విలువైన ఉపకరణాలు పంపిణీ చేశామన్నారు. లోక్‌అదాలత్‌ల ద్వారా 1,00,442 కేసులు పరిష్కరించామన్నారు. మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజా మాట్లాడుతూ సమాజంలో మార్పు అనేది గ్రామాల నుంచి రావాలన్న ఉద్దేశంతో చిన్నగ్రామైన మొవ్వలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. మొవ్వ మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ పి. రాజన్ ఉదయ్‌ప్రకాష్, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ రామరాజు, అదనపు డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ఎ. వెంకట్రావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణిదూర్జటి, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు చెన్నుపాటి కీర్తి, జిల్లా చైల్డ్‌ప్రొటెక్షన్ అధికారి మౌనిషలు మాట్లాడారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు, దివ్యాంగులకు వినికిడి పరికరాలు, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించారు. ఉయ్యూరు ఆర్డీవో షారోన్, ఎంపీడీవో విమాదేవి, తహసీల్దారు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, పక్కన కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావు తదితరులు

22న గన్నవరంలో ఉద్యోగ మేళా

భాస్కరపురం(మచిలీపట్నం): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డీఆర్‌డీఏ-సీడాప్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గన్నవరం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. నరేష్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో పతంజలి ఫుడ్స్, టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఈకామ్ ఎక్స్‌ప్రెస్ వంటి కంపెనీలు పాల్గొంటాయన్నారు. 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 40 ఏళ్ల లోపు వారు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు https://tinyurl.com/jobmela-gvm లింక్‌లో పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలన్నారు. వివరాలకు 7981368429 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

కార్యకర్తలపై పోలీసుల దురుసు ప్రవర్తన తగదు

చల్లపల్లి, న్యూస్‌టుడే: అవనిగడ్డ నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు, నాయకుడికైనా అన్యాయం జరిగితే మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళతామని తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు చెప్పారు. కుటుంబ ఘర్షణల నేపథ్యంలో ఇటీవల చల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన వెంకటేశ్వరమ్మ, ఆమె కుమారుడిపై ఎస్ఐ, ఏఎస్‌లు, పోలీసులు చేయి చేసుకున్న నేపథ్యంలో కనపర్తి శ్రీనివాసరావు శనివారం బాధితులను పరామర్శించారు. స్థానిక నాయకులతో పాటు వారిని వెంట పెట్టుకుని చల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అనుచిత ప్రవర్తన సరికాదని పోలీసులకు సూచించారు. సీఐ ఈశ్వరరావు స్టేషన్‌కు చేరుకుని ఇది అనుకోకుండా జరిగిన సంఘటన అని, పోలీస్ సిబ్బంది దురుసు ప్రవర్తనపై విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని చెప్పగా వారంతా శాంతించారు. కనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం మారినా కొంతమంది పోలీసుల వైఖరిలో ఇంకా మార్పు రాలేదని, ఇదే పరిస్థితి కొనసాగిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచి కృష్ణకుమారి, పార్టీ నాయకులు శివరామకృష్ణ, శ్రీనివాసరావు, మధు, పెద్దబ్బాయ్ ఉన్నారు.

నిత్యావసరాల ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే : ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకులు, కూరగాయల ధరల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయసునీత స్పష్టం చేశారు. నగరంలోని రైతు బజారులో శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆమె వినియోగదారులు, విక్రయదారులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ రాయితీపై రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకే బియ్యం, ఉల్లిపాయలు, వంట నూనెలు, కంది పప్పు, టమాటా తదితరాలు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. రైతుబజారు నిర్వహణ విషయంలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని, నిర్దేశించిన ధరలకే నాణ్యమైన కూరగాయలు విక్రయించాలని స్పష్టం చేశారు. రాయితీ ధరల ద్వారా సరకులు ఇచ్చే స్టాల్‌ను కనిపించకుండా పక్కన ఏర్పాటు చేశారని, అందరికీ కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. తెదేపా డివిజన్ ఇన్‌ఛార్జి ఫణికుమార్ రైతు బజార్‌లో సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ పి. లావణ్య, మార్కెటింగ్ ఏడీ ఎల్. నిత్యానందం, అసిస్టెంట్ ఆఫీసర్ అమీర్‌బాషా తదితరులు కమిషనర్ వెంట ఉన్నారు.



రైతుబజారులో తనిఖీ నిర్వహిస్తున్న మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ విజయసునీత, అధికారులు

ఉయ్యూరు : ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల టమాటా, ఉల్లిపాయల ధరలు పెరిగాయని, వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ ఎం. విజయ సునీత అన్నారు. ఉయ్యూరు రైతు బజార్‌లో సబ్సిడీపై నిర్వహిస్తున్న టమాటా స్టాల్‌ను శనివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. టమాటా ధర పెరిగి వినియోగదారులకు ఆర్థిక భారంగా మారిన తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారని తెలిపారు. మదనపల్లి, పలమనేరు లాంటి ప్రాంతాల నుంచి రాష్ట్రంలోని అన్ని రైతు బజార్లుకు సరఫరా చేశామని పేర్కొన్నారు. సబ్సిడీపై వెయ్యి టన్నులు వినియోగదారులకు అందించామని వెల్లడించారు. గతంలో కిలో రూ. 75 ఉన్న ధర రూ. 40కు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రైతుబజారు పల్లంగా ఉందని, వర్షం కురిసినప్పుడు నీరు పోయే మార్గం లేక నిలిచిపోతుందని విలేకరులు తెలపగా చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేయడంతో పాటు నీరు పోయేలా డ్రైనేజీ వసతి కల్పిస్తామని తెలిపారు.

బుడమేరు బాధిత కర్షకులను ఆదుకోవాలి

ఉంగుటూరు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: ఇటీవల వరదల కారణంగా పాడైన మోటార్లు, ఆయిల్ ఇంజిన్లకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి చిన్న, సన్నకారు, కౌలురైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వై. కేశవరావు డిమాండ్ చేశారు. ఉంగుటూరు మండలంలో వరదల కారణంగా పాడైన రైతువారీ సామగ్రి, దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలంటూ ఏపీ రైతు, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుడమేరు పరివాహక ప్రాంతం వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిందన్నారు. రైతువారీ సామగ్రి, పలు ఇళ్లు దెబ్బతిన్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ఆయిల్ ఇంజిన్లు, ఇతర వ్యవసాయ సాబాధిత రైతు, కౌలురైతు, నివాసితుడికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పల్లెల్లో పంట నష్టం తీవ్రస్థాయిలో ఉన్నప్పటికీ కొందరికే పరిహారం అందిందన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీ. లక్ష్మణస్వామి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వై. నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అజ్మీర్ వెంకటేశ్వరరావు, వెన్నూతల సర్పంచి తెల్లాకుల వెంకటరామ్మోహనరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు కేశవరావు తదితరులు

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 510 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

మోసాలకు పాల్పడిన నిందితుడి అరెస్టు

నాలుగేళ్ల జైలు తర్వాత కొత్త అవతారం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాత చోరీ కేసుల్లో నాలుగేళ్ల పాటు జైలులో ఉండి పది నెలల కిందట విడుదలై తాను ఓ డాక్టర్‌ను అంటూ కొత్త అవతారం ఎత్తి.. దుకాణదారులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న నిందితుడిని గన్నవరం పోలీసులు పట్టుకున్నారు. అతడిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 20 చోరీ కేసుల్లో ముద్దాయిగా ఉన్నట్లు గన్నవరం పోలీసులు గుర్తించారు. ఎస్సై శివప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. పశ్చిమగోదావరి జిల్లా తణుకు మండలం పైడిమర్రుకు చెందిన ఇమ్మడి శివగణేష్, గన్నవరంలో డోర్ డెలివరీని అడ్డం పెట్టుకొని సరుకుల కొనుగోలు అనంతరం నగదు చెల్లించకుండా ఉడాయించేందుకు యత్నించాడు. దీనిపై ఇటీవల గన్నవరంలో సుమారు రూ. పదిహేను వేల సరకులు ఆర్డర్ ఇచ్చి బెదిరించి వాటిని తీసుకునేందుకు ప్రయత్నించాడంటూ శ్రీకుసుమ హరనాథ ట్రేడర్స్ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ కేసును విచారిస్తుండగా అతని మోసాలు వెలుగులోకి వచ్చాయని, గతంలో గాంధీబొమ్మ కూడలిలోని మొబైల్ దుకాణంలో కొన్ని చరవాణిలు కొనుగోలు చేసి పరారైనట్లు గుర్తించామన్నారు. అదుపులోకి తీసుకున్న నిందితుడు శివగణేష్‌ను కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. దీంతో గన్నవరం సబ్ జైలుకు ముద్దాయిని తరలించినట్లు ఎస్సై శనివారం వెల్లడించారు.



నిందితుడు శివగణేష్ నుంచి వివరాలు సేకరిస్తున్న ఎస్సై శివప్రసాద్

జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

నున్న, (రామవరప్పాడు), న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం నున్న జడ్పీ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. ఈ నెల 23 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరిగే అండర్-19 పోటీల్లో తమ పాఠశాలకు చెందిన గౌతమ్, దివ్యలు... నవంబరు 16 నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జరగనున్న రెజ్లింగ్ పోటీల్లో సంతోష్, అమర్‌కుమార్, పవిత్ర, స్నేహలత, దీపిక, చిట్టెమ్మలు పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు టి. శ్రీలత, విజయ వర్మ, రెజ్లింగ్ కోచ్ భార్గవ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో హెచ్‌ఎం భూపాల్‌రెడ్డి, పీడీలు శ్రీలత, విజయ వర్మ, కోచ్ భార్గవ్ తదితరులు

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

ఆశ్రమంలో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు


కంటి ఆపరేషన్లు చేయించుకున్న వృద్ధులు

పెడన, న్యూస్‌టుడే : పెడనకు చెందిన 20 మంది వృద్ధులకు ఏలూరులోని ఆశ్రమం ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఇటీవల పెడనలో స్వచ్ఛంద సంస్థ సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మందికి ఆపరేషన్లు అవసరంగా గుర్తించి శుక్రవారం ఏలూరుకు తీసుకెళ్లారు. అక్కడ ఆపరేషన్లు పూర్తయిన అనంతరం శనివారం సాయంత్రం తిరిగి పెడన వచ్చారు. సంస్థ ఛైర్మన్ ఉస్మాన్ బాషా పర్యవేక్షించారు.

22న పెడనలో ఉద్యోగ మేళా

పెడన, న్యూస్‌టుడే: స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని స్కిల్ సెంటర్‌లో ఈ నెల 22వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మేళాలో పలు ప్రముఖ సంస్థలు పాల్గొంటాయన్నారు. పది నుంచి డిగ్రీ, ఫార్మసీ, పీజీ చేసిన అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు https:///tinyurl.com/jobmela-pedana లింకులో పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలన్నారు. మరిన్ని వివరాలకు 94404 44033 నంబరులో సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

? పరాసుపేట సువర్ణ కళ్యాణ మండపం ఎదురు సందులో 9/303 విద్యుత్తు స్తంభాన్ని చెట్టుకొమ్మలు ఆవరించాయి. రాత్రి వేళ వెలుతురు ఉండడం లేదు.
- అనసూయ, పరాసుపేట

✔ వెంటనే కొమ్మలు తొలగించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. **- వెంకటేశ్వరరావు, లైన్‌మెన్**

? నగరంలోని దేవుని చెరువు వినాయక గుడి ప్రాంతంలోని వీధిలో విద్యుత్తు దీపం తెగి వేలాడుతోంది.
- వారణాసి మారుతి, దేవునిచెరువు

✔ సిబ్బందిని పంపి వెంటనే దీపం సక్రమంగా అమరుస్తాం.**- బాపిరాజు, కమిషనర్, మచిలీపట్నం**

? గురివిందగుంట గ్రామానికి ఉప్పలకలువగుంట సామూహిక రక్షిత తాగునీటి పథకం నుంచి తాగునీరు అందడం లేదు. ముచ్చిలిగుంట వద్ద ప్రధాన పైపులైను పూడిపోవడంతో అక్కడ నుంచి నీరు రావటం లేదు. పైపులైను మరమ్మతులు చేయించాలి. **- స్థానికులు**

✔ ముచ్చిలిగుంట వద్ద నుంచి ప్రధాన పైపులైన్ ద్వారా నీరు రాని మాట వాస్తవమే. మరమ్మతులు చేయాలని ఉన్నతాధికారులను కోరాం. గ్రామంలో దాతల సహకారంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు కృషి జరుగుతోంది. త్వరలోనే తాగు నీరు అందిస్తాం.
- పుప్పాల స్వరూపరాణి, గురువిందగుంట సర్పంచి

- మచిలీపట్నం(గొడుగుపేట), పెడన గ్రామీణం, న్యూస్‌టుడే

వంతెనలకు మోక్షం

పెడన నియోజకవర్గంలో రెండింటికి రూ.6.60కోట్ల మంజూరు

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

పెడన నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో వంతెనలు శిథిలావస్థకు చేరాయి. ప్రమాదకరంగా ఉన్న వంతెనలను త్వరితగతిన నిర్మించాలని గత వైకాపా ప్రభుత్వ పాలకులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఆయా గ్రామాలతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు గత ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ భయం భయంగా ప్రయాణించాల్సిన దుస్థితి దాపురించింది. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వం రహదారులు, వంతెనల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో భాగంగా నియోజకవర్గంలో రెండు వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. దీంతో అధికారులు పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ చేపట్టారు.


గూడూరులో లజ్జబండడ్రైన్‌పై శిథిలావస్థకు చేరిన వంతెన


సాతులూరులో కుంగి ప్రమాదకరంగా ఉన్న వంతెన

గూడూరులో రూ.3.20కోట్లతో ..

మండల కేంద్రమైన గూడూరు నుంచి తుమ్మలపాలెం వెళ్లే రహదారి మధ్యలో లజ్జబండ డ్రెయిన్‌పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరింది. గూడూరు, తుమ్మలపాలెం మీదుగా విజయవాడ జాతీయ రహదారిని అనుసంధానించే మార్గం కావడంతో ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తారు. మండల పరిధిలోని నారికేడపాలెం, ఆకులమన్నాడు, కప్పలదొడ్డి తదితర గ్రామాలతోపాటు పెడన పట్టణానికి చెందిన వారు కూడా ఇటుగానే వస్తారు. అలాంటి రోడ్డు పాడైపోవడంతోపాటు వంతెన కూడా శిథిలావస్థకు చేరడంతో ప్రయాణికులు భయపడుతున్నారు. వంతెన నిర్మాణం ఆవశ్యకతను ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు వైకాపా పాలకులకు వివరించినా స్పందించలేదు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకంలో రూ.3.20కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో ప్రస్తుతం 5 మీటర్లకుపైగా ఉన్న వంతెనను 7.5 మీటర్లకు విస్తరించి కొత్త వంతెన నిర్మించనున్నారు. ఇరువైపులా అప్రోచ్ రహదారులను అభివృద్ధి చేస్తారు. దీంతో ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరనున్నాయి.

సాతులూరు బ్రిడ్జికి రూ.3.40కోట్లు

బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామంలోని ప్రధాన రహదారి మధ్యలో బంటుమిల్లి కాలువపై వంతెన బీటలు వారి ప్రమాదకరంగా మారింది. వంతెన మధ్యలో నెర్రెలు ఇచ్చి ఖాళీ రావడంతోపాటు రక్షణ గోడ పగుళ్లిచ్చి ప్రమాదకరంగా ఉంది. బంటుమిల్లి మండలంలోని పెదతుమ్మిడి, చినతుమ్మిడి, మలపరాజుగూడెంతోపాటు ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం వైవాక గ్రామానికి చెందిన వారు కూడా ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తారు. వివిధ గ్రామాలకు చెందిన వారు రాకపోకలకు ఇది దగ్గరదారి కావడంతో భయపడుతూ ప్రయాణం చేస్తున్నారు. ఈ వంతెన నిర్మించాలని మాజీ మంత్రి జోగి రమేష్‌కు వినతిపత్రాలు అందించారు. ఇదిగో అదిగో అంటూ జాప్యం చేయడమే కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే వంతెన నిర్మాణానికి రూ.3.40కోట్లు విడుదల చేయడంపై ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలోనే పనులు



ప్రధానమంత్రి గ్రామ సడక్‌యోజన పథకంలో భాగంగా పెడన నియోజకవర్గంలో రెండు వంతెనలకు నిధులు విడుదలయ్యాయి. టెండర్లు పూర్తి చేసి త్వరితగతిన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రెండు వంతెనల నిర్మాణంతోపాటు అప్రోచ్ రహదారులు నిర్మించాం.
- భరద్వాజ్, పీఆర్ ప్రాజెక్ట్స్ ఏఈ

రైతుల సంతోషం



గూడూరు లజ్జబండ డ్రెయిన్‌పై నిర్మించే వంతెన ప్రస్తుతం ఉన్నదానికంటే ఎక్కువ విస్తరించడం వలన ఆయా గ్రామాల ప్రజల రాకపోకలు మెరుగవుతాయి. దీంతోపాటు రైతులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడిన సమయంలో మురుగు దిగువకు త్వరితగతిన ప్రవహించక పొలాలు ముంపుబారిన పడి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఆ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఎంపీ బాలశౌరిలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.
- పోతన లక్ష్మీనరసింహస్వామి, తెదేపా మండల అధ్యక్షుడు, గూడూరు

పల్లెల రూపురేఖల్ని మార్చుస్తాం ఎమ్మెల్యే

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పుల్లపాడు, చోడవరం, ఎస్‌వీపల్లి పంచాయతీల్లో రూ.41 లక్షల విలువైన ఆరు సిమెంటు రహదారుల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల రూపురేఖలను మారుస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో జయరాం, పంచాయతీరాజ్ ఏఈ ధర్మయ్య, కూటమి నేతలు అర్జా వెంకట నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు, న్యూస్‌టుడే : పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా కంకటావ, కత్తులవానిపాలెం, ఆర్వీపల్లితోపాటు పలు గ్రామాల్లో చేపట్టిన పనులను ప్రారంభించారు. ఉప ఎంపీపీ నేతల కుటుంబరావు, సర్పంచి మద్దాల వీరవెంకట మోహన్‌రావు, గోపి నాగబాబు, కట్టా మునేశ్వరరావు, ఎస్ఏ బేగ్, పోతుల రాము తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌వీపల్లిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, కూటమి నేతలు


కత్తులవానిపాలెంలో పనులు ప్రారంభిస్తున్న నాయకులు

జనసేనలో జక్కా సోదరుల చేరిక

తరకటూరు(గూడూరు), న్యూస్‌టుడే : మండల పరిధిలోని తరకటూరు గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు, మాజీ సర్పంచి జక్కా నరసింహారావు(రాజా)లు వారి అనుచరులతో కలిసి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల వారు తమ అనుచరులతో కలిసి సమావేశం నిర్వహించిన అనంతరం వైకాపాను వీడుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వారికి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు. పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పాల్గొన్నారు.


పవన్‌కల్యాణ్‌తో నరసింహారావు, ధర్మారాయుడు

దసరా ఉత్సవాల్లో సేవలు ప్రశంసనీయం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : దసరా ఉత్సవాల్లో విద్యార్థినులు అందించిన సేవలు ప్రశంసనీయమని మున్సిపల్ మాజీ ఛైర్మన్, తెదేపా నాయకుడు మోటమర్రి బాబాప్రసాదు అన్నారు. నగరంలోని లేడీయాంప్తిల్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు ఇటీవల స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో భక్తులకు సేవలు అందించారు. వారికి శనివారం ఆలయ కమిటీ ప్రతినిధులు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఆలయ పాలకవర్గ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ, ప్రిన్సిపల్ వి.సుందరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ అధికారి లంకిశెట్టి హరినాథ్‌బాబు, అధ్యాపకులు శ్రీనివాస్, సాజిదాసుల్తానా పాల్గొన్నారు.


ధ్రువపత్రాలు పొందిన విద్యార్థినులతో ఆలయ పాలకవర్గ ప్రతినిధులు, అధ్యాపకులు

రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు


రహదారి మధ్య గుంతల్లో నీటిని తొలగించేలా జేసీబీతో బోదె ఏర్పాటు చేస్తున్నారిలా..

స్పందనకు వందనం

బందరు మండలంలోని పోతేపల్లితోపాటు బందరు, పెడన నియోజకవర్గాల్లో గ్రామాల్లోని ప్రధాన రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దీనిపై 'అంతటా మడుగులు...అడుగులోతు గుంతలు' శీర్షికన శనివారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించి పోతేపల్లి పంచాయతీ పరిధిలో రహదారి మధ్యలోని గుంతల్లో నీటిని తొలగించినట్లు కార్యదర్శి నరసింహారావు తెలిపారు. పంచాయతీ పరిధి వరకు గుంతల్లో నీటిని తొలగించి రాకపోకలకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సమస్యను ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. **- గొడుగుపేట, న్యూస్‌టుడే**

వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట


మంజూరు పత్రాలు అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నంలోని 48వ డివిజన్‌కు చెందిన పుప్పాల సూరిబాబుకు కాలేయ మార్పిడికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించి దానికి సంబంధించిన పత్రాలను మంత్రి తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్యసేవలో లేని వ్యాధులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందిస్తున్నట్లు చెప్పారు.

21 నుంచి ప్రాథమిక ఉపాధ్యాయులకు శిక్షణ

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి జిల్లాల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు (1, 2 తరగతులు బోధించే) ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు విజయవాడ లయోలా కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్ఎస్ ఏఎంవో ఆర్.శ్యాంసుందరరావు తెలిపారు. ఫౌండేషన్ అండ్ లిటరసీ, న్యూమరసీ అన్న అంశంపై ప్రథమ సంస్థ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు ఉపాధ్యాయుల నమోదు ప్రక్రియ ప్రారంభం అవుతుందని 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఒక్కో బృందంలో 50 మంది ఉపాధ్యాయుల చొప్పున వారం రోజుల పాటు 14 విడతల్లో రెసిడెన్షియల్ శిక్షణ ఉంటుందన్నారు. జిల్లా నుంచి ముగ్గురు డీఆర్పీలు, ఒక కెఆర్పీ శిక్షణలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

గరిశపూడి(కృత్తివెన్ను),న్యూస్‌టుడే: మండలంలోని గరిశపూడి పంచాయతీ చినచందాలలో విద్యుదాఘాతంతో బస్వాని చినవీర్రాజుకు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా కాలిబూడిదైంది. రాత్రి 8 గంటల సమయంలో విద్యుదాఘాతంతో మంటలు వ్యాపించి ఇంటికి అంటుకున్నాయి. గ్రామస్థులు వచ్చే సరికి పూర్తిగా కాలిపోయింది. సర్పంచి నాగిడి నాగార్జున బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చామని నాగార్జున తెలిపారు.

నట్టల నివారణ మందు పంపిణీ

గూడూరు, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి సీహెచ్ నరసింహులు అన్నారు. శనివారం ఆయన మండలంలోని చిట్టిగూడూరులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31 వరకు నట్టల నివారణ కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామ ప్రముఖులు లంకా సుబ్రహ్మణ్యంతోపాటు పలువురు వైద్య సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

కాలనీల్లో మౌలిక వసతులు మృగ్యం

మురుగు నీరు అదనపు బోనస్

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే

మచిలీపట్నం కార్పొరేషన్‌లో పలు కాలనీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. మౌలిక వసతులకు దూరంగా ఉన్నాయి. మురుగు నీరు, అనారోగ్యానికి దగ్గరగా కాలనీ ప్రజలు జీవితాలను వెళ్లదీస్తున్నారు. విశ్వబ్రాహ్మణ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, ఆర్టీసీ కాలనీ, ఆశీర్వాదపురంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పాలకులను వేడుకుంటున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తే ప్రధాన రహదారి పంట కాలువలా మారిపోతోంది. వర్షం వెలిసిన అనంతరం ఆయా ప్రాంతాల్లో మడుగులు ప్రత్యక్షమై నెలల తరబడి నీరు నిలిచి ఉంటోంది. కాలనీల్లో వర్షం నీరు నిల్వ ఉండకుండా డ్రెయినేజీల్లోకి మళ్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.


విశ్వబ్రాహ్మణ కాలనీలో రాళ్లు తేలిన అంతర్గత రహదారి

☛ విశ్వబ్రాహ్మణ కాలనీలో పలు అంతర్గత రహదారులు రాళ్లు తేలి ఉంటున్నాయి. కాలనీలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోయింది. వర్షపు నీటిని డ్రెయిన్లలోకి మళ్లించే వ్యవస్థ ఏర్పాటు కాలేదు.


మడుగుగా మారిన ఇందిరమ్మ కాలనీ పార్కు స్థలం

☛ ఇందిరమ్మ కాలనీలో అంతర్గత రహదారులన్నీ వర్షపు నీటితో నిండి ఉంటున్నాయి. ఏ ఒక్క వీధినీ పక్కా రోడ్డుగా నిర్మించలేదు. కాలనీలో పార్కు కోసం కేటాయించిన స్థలం మడుగుగా మారింది. అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.


ఆర్టీసీ కాలనీలో నివాసాల మధ్య తటాకం

☛ ఆర్టీసీ కాలనీలోని పలు ప్రాంతాల్లో నివాసాల చెంత వర్షపు నీరు నెలల తరబడి నిలిచి ఉంటోంది. డ్రెయిన్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు దోమలతో సహవాసం చేస్తున్నారు. వైద్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, జేబులకు చిల్లులు పెట్టుకుంటూ ఆరోగ్యాన్ని, డబ్బును హారతి కర్పూరం చేస్తున్నారు.

☛ ఆశీర్వాదపురం నుంచి భాస్కరపురం సాయిబాబా గుడికి వెళ్లే 60 అడుగుల రహదారి నీటితో నిండి ఉంటుంది. ఈ మార్గాన్ని సీసీ రహదారిగా నిర్మిస్తారని ఐదేళ్లుగా ప్రజలు ఎదురుచూసి విసిగిపోయారు. కూటమి ప్రభుత్వమైనా సీసీ రోడ్డును, పక్కా మురుగు కాల్వలను ఏర్పాటు చేస్తుందని ఆశపడుతున్నారు.

జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారిగా ప్రవీణ్


ప్రవీణ్‌ను సత్కరించిన పెడన కౌన్సిలర్లు

పెడన, న్యూస్‌టుడే : జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారిగా పీఆర్‌సీ ప్రవీణ్ నియమితులయ్యారు. ఆయన పెడన, ఉయ్యూరు మున్సిపాలిటీలకు పబ్లిక్ హెల్త్ ఇంజినీరింగ్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తారు. బాధ్యతలు చేపట్టిన ఇంజినీరింగ్ అధికారిని మున్సిపల్ కమిషనర్ గోపాలరావు, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, బాబూలాల్, 18వ వార్డు ఇన్‌ఛార్జి కోమట్ల అనిల్ కుమార్, మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు తదితరులు శనివారం మచిలీపట్నం పంపుల చెరువు ప్రాంగణంలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పెడన మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తిచేశారు.


రేవతీ కూడలి నుంచి కోనేరు సెంటరుకు వెళ్లే రహదారిపై వాహనదారుల అవస్థలు


భద్రాద్రి రామాలయం ఎదురుగా నిలిచిన నీరు


కోనేరు సెంటరులో..

వర్షం ఇక్కట్లు

మచిలీపట్నం కార్పొరేషన్, బంటుమిల్లి, న్యూస్‌టుడే : ఇటీవల రెండు రోజులుగా అప్పుడప్పుడూ కురుస్తున్న వర్షాలకు రహదారులపై నీళ్లు నిలిచి ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్ కూడలితోపాటు కోనేరు సెంటరులో వర్షపు నీరు నిలిచిపోయింది. రేవతి సెంటరు నుంచి కోనేరు సెంటరు వరకు ప్రధాన రహదారులపై నీళ్లు చేరాయి. పలు పల్లపు ప్రాంతాల్లో నీటిలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు అవస్థలు పడ్డారు. బంటుమిల్లితో పాటు పలు గ్రామాల్లో శనివారం కురిసిన వర్షం కారణంగా నీరు పలు వీధులు, రోడ్ల వెంట నిలిచిపోయింది.


బంటుమిల్లి - మచిలీపట్నం ప్రధాన రహదారిలో..

భక్తిశ్రద్ధలు, ఆటపాటలతో అట్లతద్దె

తాళ్లపాలెం(మచిలీపట్నంరూరల్), బంటుమిల్లి, కృత్తివెన్ను న్యూస్‌టుడే: అట్లతద్దెని మహిళలు శనివారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. బందరు మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు వేకువజామునే గౌరీదేవి వ్రతం ఆచరించి, భోజనం చేశారు. పగలంతా ఉపవాసం చేసి రాత్రికి చంద్రదర్శనం అయిన తరువాత 11మంది ముత్తయిదువులకు అట్లు వాయినాలుగా ఇచ్చారు. రోటి ఉయ్యాలపై పలువురు మహిళలు కూర్చోగా ఉయ్యాల తిరిగేలా పురుషులు కర్రలతో తిప్పారు. రోటిఉయ్యాల సందడి తాళ్లపాలెం, వన్నూర్‌కానూరు, క్యాంప్‌బెల్‌పేట గ్రామాల్లో కనిపించింది. బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల్లోని గ్రామాల్లో అట్లతద్దె సందర్భంగా శనివారం మహిళలు, యువతులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ఉయ్యాలు ఊగారు.


రోటి ఉయ్యాల ఊగుతున్న మహిళలు


కృత్తివెన్ను : ఒర్లగొందితిప్పలో ..

భాజపాకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ


సభ్యత్వ నమోదు చేయిస్తున్న పద్మరాజు

చిన్నాపురం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే : భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీహెచ్ పద్మరాజు అన్నారు. శనివారం బందరు మండలం చిన్నాపురం గిరిజన కాలనీలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పద్మరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో బందరు మండల భాజపా అధ్యక్షుడు కంచర్లపల్లి రామారావు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పడిపోయి తాపీ కూలీ మృతి

చిట్టినగర్, న్యూస్‌టుడే : కొత్తగా నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకు పైనుంచి పడిపోయి తాపీ కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణాజిల్లా గూడూరు గ్రామానికి చెందిన నందం శ్రీనివాసరావు(49) లక్ష్మీ ప్రసన్న దంపతులు పనుల నిమిత్తం 6 నెలల కిందట విజయవాడ వచ్చారు. వైఎస్ఆర్ కాలనీ సమీపంలోని వైవీరావ్ ఎస్టేట్ వద్ద కొత్తగా వాటర్ ట్యాంకు నిర్మిస్తున్నారు. శ్రీనివాసరావు ఈ నెల 18వ తేదీన పనికి వెళ్లారు. సాయంత్రం టీ తాగటానికి కిందకు దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోయారు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు.

బీచ్ రోడ్‌లో ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు

పోతిరెడ్డిపాలెం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే : మచిలీపట్నం-మంగినపూడి రహదారిలో పోతిరెడ్డిపాలెం వద్ద పంట కాలువపై కల్వర్టు కూలిపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటు చేశారు. శనివారం కంకర, రబ్బీసు వేసి రోలింగ్ చేసి అనంతరం రహదారిపై సన్నకంకర పరిచారు. కల్వర్టు స్థానంలో స్లాబ్ కాంక్రీట్ వేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. కల్వర్టు ప్రదేశంలోనే మేకావానిపాలేనికి వెళ్లే పైపులైన్ ఉండటంతో దానికి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేశారు.


ఏర్పాటు చేసిన రహదారి

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

సృజనకు పదును


విజేతలతో ప్రధానోపాధ్యాయిని సిస్టర్ జయమ్మ

'ఈనాడు' ఆధ్వర్యంలో గుడివాడ ఏలూరు రోడ్డులోని పాదర్ బియాంకి బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలకు చక్కని స్పందన లభించింది. అంతర్జాల వినియోగం, లాభనష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన పదో తరగతి విద్యార్థినులు ఎన్.హనీ, ఎం.మహీ, సీహెచ్ శరణ్యలకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిస్టర్ జి.జయమ్మ బహుమతులు అందజేసి వారిని అభినందించారు.

- న్యూస్‌టుడే, గుడివాడ గ్రామీణం


వ్యాసరచన పోటీల్లో చిన్నారులు

వసతి గృహంలో సమస్యలపై ఆరా

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గుడివాడ నాగవరప్పాడు లింగవరం రోడ్‌లో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహాన్ని మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య సమస్యలను విద్యార్థులతో చర్చించారు. వసతి గృహం శ్లాబు చెమ్మగా ఉండటాన్ని పరిశీలించిన సుబ్రహ్మణ్యం.. ఇక్కడ స్థితిగతులపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు.


పైకప్పును పరిశీలిస్తున్న 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం

నడవడానికీ కష్టమే..

మోపిదేవి (న్యూస్‌టుడే)

ఇది మోపిదేవి నుంచి కొక్కిలిగడ్డ వెళ్లే రహదారి. దాదాపు రెండు కిలోమీటర్లు నిడివి. ప్రారంభం నుంచి చివరి వరకు చిన్నా, పెద్ద గోతులు 300 పైగా ఉన్నాయి. సైకిల్ మీద కూడా వెళ్లలేని పరిస్థితి. విజయవాడ నుంచి మోపిదేవి దేవాలయానికి వచ్చే ప్రధాన మార్గంగా ఉంది. విజయవాడ నుంచి గంటలో కొక్కిలిగడ్డ వస్తే ఈ రెండు కిలోమీటర్లు దాటిరావడం వాహనదారులకు అతికష్టంగా మారుతోంది. కనీసం అరగంట ప్రయాణం చేయాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎక్కడ చూసినా రహదారి అత్యంత దారుణంగా కనపడుతోంది. వర్షం వస్తే ఇక చెప్పనక్కర్లేదు. గుంతల్లో నీరు నిలిచి గొయ్యి ఎంత ఉందో, ఎక్కడ ఉందో కూడా అర్థం కాదు. ప్రస్తుతం నడవడానికి కూడా పనికిరాని విధంగా తయారయ్యింది. గత అయిదేళ్లలో కనీస మరమ్మతులు లేక రూపురేఖలు కోల్పోయింది. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే రహదారి అబివృద్ధి అవుతుందని ఆశించిన సమీప గ్రామాల ప్రజలకు ఎప్పుడు చేస్తారో అని ఎదురుచూస్తున్నారు.

అలాగే కొక్కిలిగడ్డ-బండికోళ్లంక రహదారి పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుతం గుంతలు, రాళ్లతో నరకాన్ని తలపిస్తోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


గుంతలతో ఇలా..


కొక్కిలిగడ్డ రహదారి దుస్థితి


కొక్కిలిగడ్డ-బండికోళ్లంక రోడ్డు పదేళ్లుగా ఇదే తీరు

ఉచిత మెగా వైద్య శిబిరం నేడు

గుడివాడ గ్రామీణం: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు సహకారంతో అనూ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం వద్ద ఉదయం 9 నుంచి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు మరీదు రోహణ్ శనివారం తెలిపారు. కార్డియాలజీ, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పిడ్రియాటిక్స్, నేత్ర వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు కళ్లజోళ్లు ఉచితంగా ఇస్తారన్నారు. గుడివాడ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతు సదస్సు విజయవంతానికి పిలుపు

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయరంగ సమస్యలపై విజయవాడలో 22వ తేదీన నిర్వహించే మహా రైతు సదస్సును ప్రజా సంఘాలు, రైతులు విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. సంఘ నేతలు నీలం మురళీ కృష్ణా రెడ్డి, శొంఠి ఉమామహేశ్వరరావు,రేపాని కొండ, పి.రజిని తదితరులు పాల్గొన్నారు.

'విశ్వకర్మ' అర్హులకు న్యాయం చేయండి

గుడివాడ గ్రామీణం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు పరిశీలించగకుండా తిరస్కరించడం దారుణం అని సీనియర్ కాంగ్రెస్ నేత వడ్డాది రాజేష్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు పేద చేతివృత్తుల వారికి చేయూత నివ్వడానికి ఈ పథకం ప్రవేశపెట్టిందన్నారు. పేదలకు అందాల్సిన రుణాలను పెద్దల పరం చేసేలా అధికారులు వ్యవహరించడం భావ్యం కాదని, కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకుని బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుని అర్హులకు న్యాయం చేయాలన్నారు.

ఇసుక, మద్యం టెండర్లపై వైకాపా దుష్ప్రచారం తగదు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన 130 రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనపై వైకాపా నాయకులు, వారి పత్రిక కలిసి దుష్ప్రచారానికి పూనుకుంటున్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా విమర్శించారు. మద్యం, ఇసుక రీచ్ టెండర్ల విషయంలో వైకాపా చేస్తున్న అభియోగాలపై ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్‌ల టెండర్లు, మద్యం దుకాణా లాటరీ విధానం నూటికి నూరు శాతం పారదర్శకంగా జరిగాయన్నారు. ఇందుకు పామర్రు నియోజకవర్గ పరిధిలో గల ఐదు ఇసుక రీచ్‌ల టెండర్లలో మూడింటిని వైకాపా నాయకులే హస్తగతం చేసుకోవడమే తార్కాణమన్నారు. తెదేపా వారే ఇసుక, మద్యం దుకాణాలను హస్తగతం చేసుకున్నారని వైకాపా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. చట్టబద్ధంగా వ్యాపారం చేసుకుంటే ఎవరికీ ఇబ్బంది ఉండదన్నారు. పామర్రు నియోజకవర్గంలో అధికారులు, పోలీసు యంత్రాంగం సక్రమంగా పనిచేస్తూ ముందుకు వెళ్తున్నారే తప్ప.. ఏవిధమైన ఆటంకాలు కలుగజేయడంలేదన్నారు. మద్యం దుకాణాలు, ఇసుక దందాలకు వైకాపా నాయకులే అత్యుత్సాహంతో ఉన్నారని తప్పు చేస్తే చట్టపరంగా బాధ్యులను గుర్తించి కట్టడి చేస్తామని ఎమ్మెల్యే కుమార్‌రాజా తెలిపారు. పామర్రులో రూ.25 కోట్ల ఉపాధి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.


కుమార్‌రాజా

నివాస గృహాల మధ్య మద్యం దుకాణాలు వద్దు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలో నివాస గృహాల మధ్య మద్యం షాపులు తొలగించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ మేరకు తహసీల్దార్ వనజాక్షికి వినతిపత్రం అందించారు. సీపీఎం నాయకులు ద్దనపూడి మధు, మహమ్మద్ కరీముల్లా, వెనిగళ్ల వసంత రావు, తదితరులు పాల్గొనారు.

దుర్గాదేవి నిమజ్జనం

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవి బస్టాండ్ పోతరాజు శిలల వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి గ్రామోత్సవం అనంతరం నిమజ్జనోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో భక్త బృందం నిర్వహించింది. 16 రోజులు పూజలందుకున్న అమ్మవారి గ్రామోత్సవం సందర్భంగా భక్తులు, మహిళలు పాల్గొన్నారు.


దుర్గాదేవి గ్రామోత్సవం

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు

నాగాయలంక, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో కుంటుపడిన గ్రామీణ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బద్ధప్రసాద్ తెలిపారు. శనివారం మండలంలోని భావదేవరపల్లి, వక్కపట్లవారిపాలెం, నాగాయలంక గ్రామాల్లో పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. నాగాయలంకలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.50 లక్షలతో 8 సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగాయలంక మండలంలో రూ. 5,11,40,000తో 8,361 మీటర్లు పొడవైన 81 నూతన సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం రాజకీయలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తోందన్నారు. ఈ మండలి వెంకట్రామ్, డీఈఈ సురేష్‌బాబు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

పాగోలు(చల్లపల్లి): పాగోలులో రూ.20లక్షలతో మూడు రహదారుల నిర్మాణానికి అవనిగడ్డ నియోజకవర్గ తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు భూమిపూజ చేశారు.

అంగలూరు, కుచికాయలపూడి(గుడ్లవల్లేరు): నియోజకవర్గంలో రూ.223 కోట్లతో సిమెంట్ రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శనివారం మండలంలోని కుచికాయలపూడిలో రూ. 1.21కోట్లు, పోలిమెట్ల, శేరికల్వపూడి, అంగలూరు, చంద్రాల, విన్నకోటలో మొత్తం రూ. 2.69 కోటతో చేపట్టనున్న రహదారుల నిర్మాణాలకు ఆయన శంకుస్థాప చేశారు. వెనిగండ్ల మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలంలోనే రూ. 7.50 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపడుతున్నట్లు వివరించారు. కుచికాయలపూడి సుబ్రహ్మణ్యేశ్వరాలయంలో పూజలు చేశారు.

పమిడిముక్కల: కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించుకుందామని, అందరూ సహకరించాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమారరాజా అన్నారు. మద్రివాడ, గురజాడ, తాడంకి, కపిలేశ్వరపురంలో రూ.1.12 కోట్ల అంచనాతో చేపట్టిన సీసీ రహదారుల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు.

పామర్రు: స్థానిక గుడివాడ రోడ్డులోని అగ్నిమాపక కేంద్రానికి వెళ్లే రహదారి నిర్మాణానికి ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, అధికారులతో కలిసి భూమిపూజ చేశారు. ఉపాధి హామీ నిధులు రూ. 1.09 కోట్లతో నిర్మించే రహదారుల్లో భాగంగా రూ. 7.40 లక్షలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు.

పెదపారుపూడి: ఈదులమద్దాలిలో నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరు: కుచికాయలపూడిలో భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రాము తదితరులు


గురజాడ: వర్ల, నరేష్ పార్టీ నాయకులు


నాగాయలంక: రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్


పాగోలులో తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు

ఓటు నమోదు వేగవంతం చేయాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉమ్మడి కృష్ణా, గుంటూరు నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఓటర్ల నమోదుకు పట్టభద్రులకు దరఖాస్తులు ఇవ్వడం, పూర్తి చేసినవి సేకరించడం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ కూటమి నాయకులు మండలి వెంకట్రామ్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తహసీల్దార్ కుసుమకుమారి శనివారం తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

బొడ్డపాడు(తోట్లవల్లూరు): నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు సర్పంచి, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి మూడే శివశంకర్ తెలిపారు. బొడ్డపాడులో(ఆర్‌డీఎస్ఎస్) స్కీంలో చేపట్టే ఆధునికీకరణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామంలో కొత్త విద్యుత్తు లైన్లు, కొత్త ట్రాన్స్‌ఫారాలు ఏర్పాటు చేసి 24 గంటలు విద్యుత్తు సరఫరా ఇచ్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ సభ్యులు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీల స్వీకరణ

పెదపారుపూడి: జమీదింటకుర్రులో శనివారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో తహసీల్దారు రంగారావు రైతుల నుంచి ర్జీలు స్వీకరించారు. 21న వింజరంపాడు, 22న సోమవరప్పాడు, 23 కొర్నిపాడు, 24 రావులపాడు, 25 గుర్విందగుంట, 26 వానపాముల, 28 మోపర్రు, 29న అప్పికట్ల, 30న జువ్వనపూడి, నవంబర్ 1న పెదపారుపూడి, 2 చినపారుపూడి, 4 ఈదులమద్దాలి, 5 వెంట్రప్రగడ, 6 యలమర్రులో గ్రామ సభలు ఉంటాయని తహసీల్దార్ తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ఘంటసాల: జలదీశ్వరస్వామి వారి హుండీ లోని కానుకలను గత 6 నెలల కాలానికి ఆలయ సిబ్బంది శనివారం లెక్కించారు. స్వామి వారికి రూ.93,552 కానుకలు వచ్చినట్లు ఆలయ ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. మచిలీపట్నం డివిజన్ దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడే వెంకటరామకృష్ణ, రుత్వికుడు కృష్ణకిషోర్ చలపతి రావు, రామారావు, నాగమల్లేశ్వరరావు పర్యవేక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు : 80085 74684 అవనిగడ్డ: 80085 74679

? కోటిరెడ్డిపేటలోని జంపుల కోటేశ్వరరావు ఇంటి ముందు రహదారి గుంతలు పడి పూర్తిగా పాడయ్యింది. వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. - **అప్పారావు, కోటిరెడ్డిపేట**

✔ పంచాయతీలో నిధుల లభ్యత బట్టి రహదారి నిర్మాణం చేపట్టి సమస్య పరిష్కరిస్తాం. - **సలీమ్, కార్యదర్శి**

? చల్లపల్లి రోడ్డులో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. - **నాంచారయ్య, పామర్రు**

✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - **సుధాకరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

– న్యూస్‌టుడే, పామర్రు

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: డిసెంబర్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ బాబూ నాయక్ చెప్పారు. శనివారం పోలీసు అధికారులు, న్యాయవాదులతో ఆయన విడివిడిగా సమావేశమయ్యారు. కక్షిదారులకు అవగాహన కల్పించి కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సనకా రఘురామ్ ప్రసాద్, న్యాయవాదులు, సీఐ యువకుమార్, ఎస్ఐలు, పాల్గొన్నారు.


పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న న్యాయమూర్తి బాబూనాయక్

మొక్కలు నాటిన సీనియర్ సివిల్ జడ్జి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్ కోర్టు సిబ్బంది, న్యాయవాదులతో కలిసి కోర్టు ప్రాంగణంలో శనివారం పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సనకా రఘురామ్ ప్రసాద్, సంఘ సభ్యులు, ఏపీపీ సిహెచ్.ప్రసాద్, ఏజీపి.ఎన్.ఈశ్వర్‌రావు, అదాలత్ సభ్యుడు కొండవీటి ఈశ్వరరావు, కోర్టు సూపరింటెండెంటు లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా అట్లతద్ది

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తెలుగు సంస్కృతి సంప్రదాయలకు నిదర్శనం తెలుగువారి పండగలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కోడలు సాయిసుప్రియ అన్నారు. శనివారం అట్లతద్దిని పురస్కరించుకుని ఎస్వీఎల్ క్రాంతి కళాశాలల ప్రాంగణంలో కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు ఏర్పాటు చేసిన ఉయ్యాలలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. మాజీ ఎంపీపీ కనకదుర్గ, జిల్లా తెలుగ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, ప్రస్తుత ఎంపీపీ సుమతి, పాప తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక, అవనిగడ్డ గ్రామీణం,చల్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అట్లతద్ది వేడుకలు జరిగాయి. వేకనూరు, అశ్వరావుపాలెం, మోదుమూడి తదితర గ్రామాల్లో వేడుకలు జరిగాయి. చల్లపల్లిలోని విజయ క్రాంతి జూనియర్ కళాశాల కళాశాల ఆవరణలో విద్యార్థినులు ఉయ్యాలు ఊగారు.

ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరణ

గోగినేనిపాలెం(ఘంటసాల): విద్యార్థులు, ప్రజల సౌకర్యం కోసం అవనిగడ్డ డిపో నుంచి గోగినేనిపాలెంకు ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు సర్వీసును పునరుద్ధరించారు. గత కొంత కాలంగా బస్సు సర్వీసు లేక ప్రజలు, విద్యార్థులు చల్లపల్లి వెళ్లేందుకు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను గోగినేనిపాలెంకు చెందిన తెదేపా నాయకుడు కుంపటి సుబ్బారావు, గ్రామస్థులు మండల తెదేపా నాయకులు తుమ్మల చౌదరి బాబు, పరచూరి సుభాష్‌చంద్రబోస్ దృష్టికి తెచ్చారు. వారిద్వారా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని విన్నవించారు. అవనిగడ్డ డిపో మేనేజరు హనుమంతరావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశాలతో ఆర్టీసీ అధికారులు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించారు. ఈ బస్సు అవనిగడ్డ నుంచి చల్లపల్లి మీదుగా ఘంటసాల మండలం చిట్టూర్పు, వేములపల్లి, చినకళ్లేపల్లి, గోగినేనిపాలెం, పాపవినాశనం, శ్రీకాకుళం గ్రామాల వరకు వెళుతుంది.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

అంగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు గుడివాడలో శుక్రవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి పోటీల్లో పలు అంశాల్లో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం జగన్మోహన్‌రావు వెల్లడించారు. కబడ్డీ, ఖోఖోలో పి.గాయత్రి, టి.కీర్తిహాసిని, బ్యాడ్మింటన్‌లో ఎం.కవిత, బి.అశ్విత, యోగాలో బి.దుర్గాభవాని, పి.లిఖితలు ఎంపికయ్యారు.


ప్రతిభ చూపిన విద్యార్థినులు

జాతీయ కరాటే పోటీల్లో పతకాలు

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: చెన్నైలో ఇటీవల నిర్వహించిన 21వ ఆలిండియా మవాతే కషిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ 2024లో గుడివాడ శ్రీసాయి షైనింగ్ స్టార్ స్కూలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభచాటి పతకాలు సొంతం చేసుకున్నారని పాఠశాల ఛైర్మన్ లింగంనేని జగదీష్, ప్రిన్సిపల్ స్రవంతిలు తెలిపారు. విజేతలైన గౌహర్ జహా, మోహిత్ నంద, తేజ రాఘవన్, తమినీషాన్, లోకేశ్వర్‌లను పాఠశాలలో శనివారం అభినందించారు.



విజేతలతో పాఠశాల యాజమాన్యం

ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం


వరద బాధితులకు వంట సామగ్రి అందజేస్తున్న బుద్ధప్రసాద్

నాగాయలంక, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల నుంచి సేకరించిన రూ.30 లక్షల విరాళాలతో నియోజకర్గంలోని 3 వేల మంది వరద బాధితులకు అందిస్తున్న నిత్యావసర కిట్లు పంపిణీలో భాగంగా శనివారం స్థానిక పుష్కర్ ఘాట్‌లో నాగాయలంకకు చెందిన 89 వరద బాధిత కుటుంబాలకు బుద్ధప్రసాద్ వంట సామగి అందజేశారు. మండల విద్యాధికారి టీవీఎం రామదాసు, కోడూరు ఎంఈవో-2 విశ్వనాథపల్లి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్, కుటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

బొడ్డపాడు(తోట్లవల్లూరు): మండలంలోని బొడ్డపాడులో ఎంపీయూపీఎస్‌లోని 8వ తరగతి విద్యార్థులకు ఆకునూరుకు చెందిన దాత కామేశ్వరరావు జీకే, గ్రామర్, నిఘంటువులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

22 నుంచి గ్రామసభలు

మోపిదేవి, న్యూస్‌టుడే: 22న మెరకనపల్లి, 23న నాగాయతిప్ప, 24న చిరువోలు, 25న మోపిదేవిలంక, 26న టేకుపల్లి, 28న కప్తాన్‌పాలెం,29న వెంకటాపురం, 30న మేళ్లమర్రులో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎం.శ్రీవిద్య తెలిపారు.

ఘంటసాల: 22న దాలిపర్రు, 23న కొత్తపల్లి, 24న పూషడం, 25న చిలకలపూడి, 26న మల్లంపల్లి, బొళ్లపాడు, 28న వి.రుద్రవరం, 29న దేవరకోట, బిరుదు గడ్డ, 30న చిట్టూరులో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు విజయప్రసాద్ తెలిపారు.

ఎమ్మెల్యే కృషితో క్షిపణి పరీక్షా కేంద్రం

కోడూరు(అవనిగడ్డ): ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో గుల్లలమోదలో క్షిపణి పరీక్షా కేంద్రం ఏర్పాటుకు కేంద్రం ఆమోదించిందని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మర్రే గంగయ్య చెప్పారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2014లో ఆయన ఉపసభాపతిగా ఉండగా ఈ కేంద్రం ఏర్పాటుకు ముందడుగు పడిందన్నారు. బుద్ధప్రసాద్‌కు, ప్రభుత్వ రక్షణ సలహాదారు సతీష్ రెడ్డికి జనసేన పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనెల 20వ తేదీ నుంచి నెల రోజులు అవనిగడ్డ పోలీసు సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 యాక్టు అమలులో ఉందని, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ధర్నాలు, నిరసనలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని డీఎస్పీ మురళీధర్ చెప్పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 30 యాక్టు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా సభలు, సమావేశాలు నిర్వహించాలంటే పోలీసు వారి అనుమతి తీసుకోవాలని చెప్పారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం నేడు

వీరంకిలాకు (పమిడిముక్కల), న్యూస్‌టుడే: మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వీరంకిలాకులో ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సంఘ అధ్యక్ష కార్యదర్శులు బి.ఏబు, బి.వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వోద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, శస్త్రచికిత్సలు అందిస్తారని తెలిపారు.

బాణసంచా దుకాణాల తనిఖీలు

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: దీపావళి నేపథ్యంలో బాణసంచా దుకాణాల వద్ద సరైన భద్రతా ప్రమాణాలు పాటించి దగ్గరలో నీటిని ఏర్పాటు చేసుకోవాలని గుడివాడ తాలూకా ఎస్ఐ ఎన్.చంటిబాబు సూచించారు. మండలంలోని మల్లాయపాలెం గ్రామ పంచాయతీ పరిధి బంటుమిల్లి రోడ్‌లో ఏర్పాటు చేసిన దుకాణాలను శనివారం రాత్రి ఆయన తనిఖీ చేశారు.

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

రామారావు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

✦ పోరంకి విజ్ఞాన్ భారత్ స్కూల్ రోడ్డు బృందావనం కాలనీలో చెత్త తీయకపోవడంతో దుర్వాసన వస్తుందని నివాసితులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా కమిషనర్ భవాని ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వంశీ పర్యవేక్షణలో సిబ్బందిని పంపి డంపింగ్ యార్డుకి తరలించారు. కాలనీ నివాసితులు హర్షం వ్యక్తం చేశారు.

✦ పోరంకి-నిడమానూరు రోడ్డులో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతుండగా, పోరంకి నివాసితుడు తరిగొప్పుల దుర్గారావు 'ఈనాడు'లో ప్రచురితమవుతున్న 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా ఏఈ సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపి తీగలను సరి చేయించారు. స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

- న్యూస్‌టుడే, పోరంకి

ఆరోగ్యంగా ఉండడం ముఖ్యం



రోగులతో మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఆత్కూరు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: మెరుగైన జీవనశైలి, ఉత్తమ ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఆత్కూర్‌లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ విజయవాడ చాప్టర్‌లో ఆస్టర్ రమేష్ ఆసుపత్రి, విజయవాడ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని శనివారం ప్రారంభించారు. శిబిరంలో రోగులకు మందులు పంపిణీ చేశారు. ప్రజాజీవనంలో అలుపెరుగని పయనం సాగించిన వెంకయ్యనాయుడు సేవలు స్ఫూర్తిదాయకమని.. కళాశాలలో వైస్ ప్రెసిడెంట్ నుంచి దేశానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఎదగడం గొప్ప విషయమని గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు కొనియాడారు.

మంత్రికి సత్కారం

ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను శనివారం దండమూడి చౌదరి కలిశారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఉద్యోగాలు లేక యువత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడ్డారని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అన్నారు. యువతకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ మంత్రిని సత్కరించారు.



జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సుభాష్‌ను సత్కరించి శ్రీకృష్ణుడు ప్రతిమ అందిస్తున్న చౌదరి

రోడ్డు దాటేదెలా..?

నియంత్రణ లేని ట్రాఫిక్ ★ నడవడానికి కూడా కష్టమే

ఉయ్యూరు, న్యూస్‌టుడే

ఉయ్యూరు నగర పంచాయతీ విస్తీర్ణం రోజురోజుకు గణనీయంగా పెరిగిపోతోంది. నిత్యం వేలాది మంది విద్యార్థులు తిరిగే ఉయ్యూరులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రంగా ఉంటుంది. వీధుల్లో వందలాది వాహనాలు తిరుగుతూ ప్రధాన కూడళ్లలో పరిస్థితి దారుణంగా తయారైంది. అయినా పోలీసు శాఖలో చలనమే లేదు. మొన్నటి వరకున్న ట్రాఫిక్ విభాగాన్ని సైతం ఎత్తేశారు. ప్రస్తుతం పట్టణ పోలీసు స్టేషన్ సిబ్బందే ట్రాఫిక్‌ను నియంత్రించాల్సి ఉంది. అది అత్యంత కష్టతరంగా ఉంది.

కమిషనరేట్ పరిధిలో ఉన్నప్పుడు..

ఉయ్యూరు పట్టణం విజయవాడ కమిషనరేట్ పరిధిలో ఉన్నప్పుడు అడపాదడపా ఉన్నతాధికారుల రాకపోకలుండేవి. కొన్నేళ్ల కిందట విజయవాడ నాలుగో ట్రాఫిక్ పోలీసు విభాగం ఇక్కడ ట్రాఫిక్ బాధ్యతలు తీసుకుంది. ఆ తర్వాత ఒకరిద్దరు ట్రాఫిక్ అధికారులతో ట్రాఫిక్ విభాగాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఉయ్యూరు కమిషనరేట్ పరిధి నుంచి జిల్లా పరిధిలోకి వచ్చిన అనంతరం పరిస్థితి అస్తవ్యస్తమైంది. ట్రాఫిక్ నియంత్రణను పట్టించుకునే వారే లేరు. పట్టణ స్టేషన్‌లో అసలే సిబ్బంది కొరతతో బాధ్యతలు చూడాలంటే కష్టతరమే.

కిక్కిరిసిపోతున్న కూడళ్లు...

ఉయ్యూరు పట్టణంలో విజయవాడ-మచిలీపట్నం ప్రధాన రహదారిపై ఉన్న ప్రధాన కూడలిలో ట్రాఫిక్ క్రమబద్ధీరణ అసలు లేదు. పాదచారులు, ద్విచక్ర వాహనదారుల పరిస్థితి అగమ్యగోచరం. మహిళలు, వృద్ధులు పిల్లలు కూడళ్లలో రోడ్డు దాటాలంటే నరకప్రాయమే. ప్రధానంగా మార్కెట్ సెంటర్, రావిచెట్టు ఏరియా, శివాలయం ఏరియా, బస్టాండ్ సెంటర్లలో ట్రాఫిక్ నియంత్రణ అసలు లేదు. శివాలయం బజారు, రావిచెట్టు బజారులో వాహనం కదలాలంటే కష్టతరం. పదుల సంఖ్యలోని గ్రామాలకు ఈ రహదారులు ప్రధాన మార్గం.



ఉయ్యూరు ప్రధాన కూడలిలో ప్రధాన రహదారిపై అస్తవ్యస్తంగా..



కాలు కదిపేందుకు అవకాశం లేని కాటూరు రోడ్డు

చిరు వ్యాపారులతో ఇబ్బందులు...

స్థానిక కాటూరు రోడ్డులో కాలు కదపాలంటే ప్రజలు బాబోయ్ అంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాల నిలుపుదల, రోడ్లపై ప్రధాన డ్రైయిన్ల వద్ద చిరు వ్యాపారుల వల్ల నిత్యం ట్రాఫిక్‌లో చిక్కుకుపోవాల్సిందే. ఈ రోడ్డులో బ్యాంకులు, వైద్యశాలలు, కళాశాలలు, పాఠశాలలు, సినిమా హాళ్లు, మాల్స్, సూపర్ మార్కెట్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. నాలుగు చక్రాల వాహనాలు సైతం సెంటర్ పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్య జటిలంగా తయారైంది.

చర్యలు తీసుకుంటాం

పట్టణంలో ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకుంటాం. పోలీసు డ్రైవ్‌లు ఏర్పాటు చేసి జరిమానాలు విధిస్తాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకొని ట్రాఫిక్‌ను నియంత్రిస్తాం. ప్రధానంగా కాటూరు రోడ్డులో ప్రత్యేక చర్యలు చేపడతాం. - టి.వి.వి. రామారావు, పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్

పట్టభద్రుల ఓట్లే కీలకం

పెనమలూరు, న్యూస్‌టుడే: పట్టభద్రుల ఓటర్ల జాబితాలో చేర్చడం కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కీలకమని తాడిగడప పురపాలిక తెదేపా అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియపై శిక్షణ శిబిరం నిర్వహించారు. పలువురు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటే ఈసారి జరుగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో అందరి ఓట్లు నమోదు చేయించాలన్నారు. ఓట్ల నమోదే ఈ ఎన్నికల్లో కీలకంగా గుర్తించాలని కోరారు. తెదేపా అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను విజయం చేకూర్చాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కాపూరి చంద్రమోహన్, కంచర్ల ఏడుకొండలు, ఎల్లపాడు ప్రసాద్, ఆనంద్, ధనలక్ష్మీశ్వరరావు, శంకరబాబు, బుజ్జి, యార్లగడ్డ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కోలవెన్నులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పల్లె పండగ' వారోత్సవాల్లో భాగంగా నూతనంగా గ్రామంలో అభివృద్ధి చేయనున్న రహదారుల శంకుస్థాపన పనులకు ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో అనూషతో కలిసి ప్రారంభించారు. గ్రామంలో సుమారు రూ.80 లక్షలతో పలు అంతర్గత రహదారులు, పాఠశాలల ప్రహరీలు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మల జగదీష్, సర్పంచి సురేష్, ఆదినారాయణ, అయ్యప్ప, శ్రీను, లాం ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : 'పల్లె పండగ' కార్యక్రమంలో భాగంగా మండలంలోని కడవకొల్లు రూ.32 లక్షలు, కాటూరు రూ.56 లక్షలు, కలవపాముల రూ.17 లక్షలు, ముదునూరు రూ.28 లక్షలు, బోళ్లపాడు రూ.42 లక్షలు, సాయిపురం రూ.10 లక్షల నిధులతో నిర్మించే రహదారులకు శనివారం శంకుస్థాపన చేసినట్లు ఎంపీడీవో జీసీహెచ్ శేషగిరిరావు తెలిపారు. సాయిపురంలో రోడ్లకు సర్పంచ్ జాన్ బాషా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు గంగాధర్లు, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి, వెనిగళ్ల కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం కేసరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్ విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయని వెల్లడించారు.

కూటమి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి



వేలేరులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో పల్లెల దశ, దిశ సంపూర్ణంగా మారనుందని, అయిదేళ్ల తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పనులు మొదలయ్యాయని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మొదటి ఏడాదిలోనే రూ.కోట్ల వ్యయంతో సీసీ రహదార్లు, ప్రహరీల నిర్మాణానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ బృహత్తర కార్యాచరణ చేపట్టారన్నారు. 'పల్లె పండగ' కార్యక్రమంలో భాగంగా శనివారం వేలేరు, మడిచర్ల, కొత్తపల్లి, బిళ్లనపల్లి, మల్లవల్లి, రేమల్లె, రంగన్నగూడెం, శేరీనరసన్నపాలెం గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, ప్రహరీలు, గోకులాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధితో పాటు, పరిశ్రమల స్థాపన, మహిళల స్వావలంబనకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. పలువురు సర్పంచులు, నాయకులు సీహెచ్ రమేష్, ఆళ్ల గోపాలకృష్ణ, వి.శ్రీనివాసరావు, ముల్పూరి కళ్యాణి, ఎ.భువనేశంకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రం పరిశీలన

ఉయ్యూరు, న్యూస్‌టుడే : శిరీష దివ్యాంగ బాలల పునరావాస కేంద్రాన్ని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీహరి శనివారం పరిశీలించారు. పునరావాస కేంద్రంలో బాలలకు అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై నిర్వాహకులను ఆరా తీశారు. వంట గదిని పరిశీలించి ఆహారాన్ని రుచి చూశారు. బాలల ఆరోగ్యం, రక్షణ విషయాలను అడిగి తెలుసుకుని, బాలలతో ముచ్చటించారు. ఉయ్యూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపిచంద్, ప్రధాన కార్యదర్శి గుండు శ్రీకృష్ణకుమార్, సీనియర్ న్యాయవాది జి.లక్ష్మీనారాయణ, కె.గీతాంజలి పాల్గొన్నారు.



కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీహరి

సమస్యల పరిష్కారానికి కృషి: ఆర్డీవో

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పనులు చేపడుతున్నారని గన్నవరం మండలం ముస్తాబాద రైతులు ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు స్థానికంగా చేపడుతున్న రైల్వే అభివృద్ధి పనులను గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం శనివారం రైతులతో కలిసి పరిశీలించారు. గొల్లపూడి వద్ద రెండు రైల్వే లైన్ల మధ్య భూసేకరణ చేసినట్లు పైవంతెనతో నూతన, పాత పట్టాల మధ్య మిగిలిన సుమారు 30 ఎకరాల పొలాల భూసేకరణ, తెలుగు హామీల మేరకు డ్రెయిన్, సర్వీస్ రోడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రైతులు ఆర్డీవోను కోరారు. స్పందించిన ఆర్డీవో సర్వీస్ రోడ్డు నిర్మాణానికి అంచనాలు రూపొందించాలని నీటి పారుదల, ఇతర శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, రైతులు పాలడుగు సాంబశివరావు, పాలడుగు రత్నారావు, పెద్ది వెంకటేశ్వరరావు, పి.మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

వంతెనపై తేలిన ఇనుప చువ్వలు

నున్న,(రామవరప్పాడు), న్యూస్‌టుడే: విజయవాడ రూరల్ మండలం నున్న వద్ద పోలవరం పట్టిసీమ కాలువపై నిర్మించిన వంతెనపై సిమెంట్ బెడ్డు తొలగిపోయి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ఇనుప చువ్వలు ప్రమాదకరంగా పైకి తేలాయి. విజయవాడ నుంచి నూజివీడుకు ఇదే ప్రధాన రహదారి. నిత్యం వేలాది వాహనాలు వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఇటువైపు రాకపోకలు సాగించే వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరగడంతో పాటు ద్విచక్ర వాహనాల టైర్లకు చువ్వలు గుచ్చుకుని పంక్చర్లు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా ప్రభుత్వంలో గత నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి ఉందని, కూటమి ప్రభుత్వంలోనైనా వంతెన మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



రైల్వే కాలనీకి రాకపోకల నిలిపివేత

గన్నవరం గ్రామీణం : మండలంలోని ముస్తాబాద రైల్వే కాలనీకి వాహనాల రాకపోకలను నివాసితులు శనివారం నిలిపివేశారు. ఇటీవల వర్షాల కారణంగా కాలనీకి వెళ్లే రహదారిలో భారీగా గోతులు ఏర్పడ్డాయి. ఇప్పటికే గోతులతో ఇబ్బంది పడుతున్నామన్నా టిప్పర్లతో రాకపోకలు సాగించడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు రోడ్డుకు మరమ్మతులు చేపట్టేంత వరకు వాహనాల రాకపోకలను సాగనీయబోమని పట్టుబట్టారు.

భారీ వర్షం

మద్దూరు/కాసరనేనివారిపాలెం (కంకిపాడు), న్యూస్‌టుడే: కృష్ణా నది నీటి ప్రవాహం మరోసారి పెరిగింది. శనివారం సాయంత్రానికి సుమారు 75 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో నదీ పరివాహక గ్రామాలైన మద్దూరు, కాసరనేనివారిపాలెంలో రైతులు, మత్స్యకారులు, పశుపోషకులు అప్రమత్తమయ్యారు. వరద నీరు మద్దూరు ఎన్టీఆర్ పుష్కర ఘాట్ రహదారిపైకి చేరగా, కాసరనేనివారిపాలెం శివాలయానికి చేరువైంది. గత కొన్ని రోజులుగా ఎగువన కురుస్తున్న వర్షాలు, మరో తుపాను హెచ్చరికతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



మద్దూరు : ఎన్టీఆర్ పుష్కర ఘాట్ రహదారిపైకి కృష్ణా నీరు

వేతనాలు చెల్లించాలని డిమాండ్

పోరంకి, న్యూస్‌టుడే : తాడిగడప మున్సిపాలిటీలో క్లాప్ డ్రైవర్లు చేపట్టిన సమ్మె శనివారం ఆరో రోజుకు చేరింది. 42 మంది తడి, పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్లు తాడిగడప సెంటర్లో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ.. మూడు నెలలుగా జీతాలందని విషయం స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కమిషనర్ భవాని ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మంత్రి నారాయణతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు. సమస్య పరిష్కరించకుంటే కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. నాయకులు షేక్ మస్తాన్‌వలి, సత్యనారాయణ, శ్రీహరి, కిషోర్, మస్తాన్, లింగయ్య, కృష్ణ, శ్రీను, నాగరాజు, దినేష్, శ్రీను పాల్గొన్నారు.



తాడిగడప సెంటర్లో కార్మికుల నిరసన

పాఠశాల విద్యార్థులకు వైద్య సేవలు

పోరంకి, న్యూస్‌టుడే : శ్రీ సత్యసాయి సేవా సంస్థల ద్వారా పాఠశాల విద్యార్థులకు సమగ్రంగా వైద్య సేవలు అందించేందుకు శ్రీసత్యసాయి ఆదర్శ ఆరోగ్య సేవ ప్రాజెక్టులో భాగంగా పోరంకి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సంస్థ ప్రతినిధులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. సమితిల ద్వారా పాఠశాల ఆరోగ్య సేవ 9 దశల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంజక్షన్లు, వ్యాక్సిన్లు, బలమైన మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుమలతను అడిగి పాఠశాల వివరాలు సమగ్రంగా సేకరించారు. కార్యక్రమంలో పుట్టపర్తి మొబైల్ హాస్పిటల్, జనరల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ నరసింహన్, రాష్ట్ర మెడికల్ కోఆర్డినేటర్ డా. సాయి కృష్ణ, జిల్లా మెడికల్ కోఆర్డినేటర్ డాక్టర్ సాయి ప్రసాద్, జిల్లా ప్రెసిడెంట్ కె.చంద్రశేఖర్, స్పిరుచ్వల్ కోఆర్డినేటర్స్ డి మోహన్‌రావు, లక్ష్మీప్రసూన సంస్థ పలు విభాగాల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

హైస్కూల్ స్థాయిలోనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

కంకిపాడు, న్యూస్‌టుడే : హైస్కూల్ స్థాయిలోనే భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధనకు కృషి చేయాలని లయన్స్ క్లబ్ జిల్లా పూర్వ గవర్నర్ అన్నపురెడ్డి కోటిరెడ్డి సూచించారు. కంకిపాడులోని సెయింట్ మేరీస్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు శనివారం భవిష్యత్తుపై ప్రణాళిక పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో సంఘ రీజినల్ ఛైర్‌పర్సన్ బండి జ్యోతి, జోన్ ఛైర్‌పర్సన్ ఎండీ.ఇస్మాయిల్ పాల్గొన్నారు.


పీవీపీ సిద్ధార్థ విద్యార్థినికి బంగారు పతకం

కానూరు, న్యూస్‌టుడే: పీవీపీ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న సాహితి భారత్ తల్ సైనిక్ పోటీల్లో హెల్త్ అండ్ హైజీన్ విభాగంలో బంగారు పతకం సాధించింది. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.శివాజీబాబు ఆమెను అభినందించారు. ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ సాధించింది. ఎన్‌సీసీ కమాండర్ దాధుర్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 29న ప్రపంచ మాదిగ దినోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఈ ఏడాది డిసెంబరు 29న హనుమాన్‌జంక్షన్ వేదికగా ప్రపంచ మాదిగ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇంటెలెక్చువల్ ఫోరం ఫర్ మాదిగాస్ రాష్ట్ర అధ్యక్షుడు మట్ట విద్యార్థి తెలిపారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర ప్రముఖులు దీనికి హాజరవుతారన్నారు. శనివారం హనుమాన్‌జంక్షన్‌లో ఫోరం ప్రతినిధులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. మాదిగలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే లక్ష్యంతో ఇక్కడ మాదిగ ఛాంబర్ ఆఫ్ కామర్స్, పరిశ్రమల విభాగాన్ని ప్రారంభిస్తున్నట్లు విద్యార్థి వివరించారు.

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జట్ల ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో జీవీ రమణ తదితరులు

ఉయ్యూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గ అండర్-14, అండర్ -17 బాలబాలికల కబడ్డీ, ఖోఖో, యోగాసనాల జట్ల ఎంపికలను ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఉయ్యూరు, కంకిపాడు, పెనమలూరు మండలాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పోటీలు నిర్వహించిన అనంతరం జట్లను ఎంపిక చేశారు. వీళ్లు జిల్లా స్థాయిలో పోటీల్లో నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని నియోజకవర్గ క్రీడల ఇన్‌ఛార్జి జి.వి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.జ్యోత్స్నదేవి, కంకిపాడు, పెనమలూరు మండలాల క్రీడల ఇన్‌ఛార్జులు ఎం.హరిగోపాల్, కె.సురేష్‌కుమార్, జీఆర్ఎం లాల్, వై.మురళి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీ కొట్టిన సంఘటనలో మహిళకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం... లంకే రోజి పోరంకి చేపలకుండీల ప్రాంత నివాసి. ఈ నెల 17వ తేదీ రాత్రి చేపలకుండీల వద్ద బందరు రోడ్డు దాటుతుండగా కంకిపాడు వైపు వేగంగా వెళ్తున్న ఓ ద్విచక్ర వాహనం ఆమెను ఢీ కొట్టడంతో బలమైన గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిబంధనలకు నీళ్లు

పెనమలూరు, న్యూస్‌టుడే

తాడిగడప పురపాలిక, పెనమలూరు మండలంలో దీపావళి టపాసుల దుకాణాల ఏర్పాటులో వ్యాపారులు తమ దందాకు తెరలేపారు. ఓ వైపు పురపాలిక కమిషనర్, ఉన్నతాధికారులు తమ అనుమతులకు అనుగుణంగానే దుకాణాలను ఏర్పాటు చేయాలని ప్రకటిస్తున్నా... దుకాణదారులు మాత్రం ఖాతరు చేయడం లేదు. ఎడా పెడా నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటవుతున్నాయి. కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లో ఒక్కోచోట మాత్రమే దుకాణాలకు అనుమతులుండగా, తాడిగడప పురపాలిక, పెనమలూరు మండలాల్లో మాత్రం ఇష్టానుసారంగా వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

దుకాణాలతో ట్రాఫిక్ జాం

విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి ఈ ప్రాంతం మధ్య నుంచి వెళ్తుండగా ఈ రహదారి వెంటే దుకాణాలను ఏర్పాటు చేస్తుండడంతో గందరగోళం నెలకొంటోంది. కానూరు, పోరంకిల్లో జాతీయ రహదారి వెంటే వాటిని ఏర్పాటు చేయడం వల్ల విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. స్థలాల్లో వాహనాల పార్కింగ్‌కు సౌకర్యాలు లేకపోతుండడంతో కొనుగోలుదారుల వాహనాలతో రహదారి నిండిపోతోంది.



గొలుసు కట్టుతో ప్రమాదం

నగర శివార్లలోని పలు స్థలాల్లో ఏర్పాటు చేస్తున్న టపాసుల దుకాణాలు గొలుసు కట్టులా ఒక్కదాని పక్కనే మరొకటి అడుగు కూడా ఖాళీ లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. గతంలో కానూరులో ఏర్పాటు చేసిన ఓ దుకాణంలో చెలరేగిన మంటలు భయాందోళనలు పుట్టించాయి.

ప్రధాన నిబంధనలు ఇవి..

★ టపాసుల దుకాణాలు జనావాసాలకు దూరంగా, రద్దీ లేని చోట విశాలమైన ఖాళీ ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలి. ★ ప్రతి దుకాణానికి 10 అడుగుల దూరం ఉండాలి.

★ ప్రతి దుకాణదారుడు ఇసుక, నీరు, అగ్ని ప్రమాద నివారణ యంత్రాన్ని అందుబాటులో పెట్టుకోవాలి.

★ పైకప్పు రేకులు లేదా జీఏ షీటును మాత్రమే ఏర్పాటు చేయాలి.

★ దుకాణాలు ఏర్పాటు చేసే ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం ఉండాలి.

EENADU Classifieds

AUTO

AUTO FINANCE

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం
2015 పైన మోడల్‌గల ట్రాక్టర్లకు అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ.
8985966475
8500667217
7901677793

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం
2014 పైన మోడలుకు, అన్ని పాత లారీలు, కార్లు, మిషనరీలు పై అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ.
9440909723
9440909805
9440909722

BUSINESS SERVICES

స్క్రాప్ విక్రయం
"సెంటిని బయోప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, గండేపల్లి గ్రామం, కంచికచర్ల మండలం, NTR జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521185 వారు క్రింది స్క్రాప్ యొక్క తక్షణ విక్రయం కోసం ఆసక్తి గలవారి నుండి కొటేషన్లను ఆహ్వానిస్తున్నాము.
1. ప్లై యాష్ (బొగ్గు ఆధారితం) - 3000 MT
2. HDPE బ్యాగ్‌లు - 100 MT
3. గోనె సంచులు - 50 MT
4. MS స్క్రాప్ - 50 MT
5. SS స్క్రాప్ - 50 MT
6. CC బాక్స్ - 25 MT
7. పగిలిన గాజు - 25 MT
8. ప్లాస్టిక్ డబ్బాలు (25 Ltrs) - 1500 Nos
స్క్రాప్ అమ్మకం నిమిత్తమై వార్షిక రేట్ ప్రకారంగా ఆసక్తి గల పార్టీల నుండి కూడా మేము బిడ్లని ఆహ్వానిస్తున్నాము.
దయచేసి మీ కోట్ / బిడ్‌ని మాకు gmcoml@bio.sentinigroup.com మెయిల్ కు పంపగలరు.
ఫోన్: 80966 69203

WANTED DEALERS/AGENTS

AP ప్రభుత్వంచే ఆమోదం పొందిన ఇసుక లారీ / ట్రాక్టర్‌లకు GPS అమ్మేందుకు డీలర్లు కావలెను.
కంపెనీ వారి సంప్రదింపు నంబర్లు:
Volty IoT Solutions
8367307070
9666841234

BUSINESS OFFER

Godrej Jersy Dairy వారి పాలు, పాలపదార్థములు డిస్ట్రిబ్యూషన్ చేయుటకు మరియు పార్లర్ పెట్టుటకు ఆసక్తి గలవారు సంప్ర. ✆ 98489 91419.

సువర్ణావకాశం 30 సం॥ల పైబడిన మార్కెటింగ్ మేనేజర్స్ (స్త్రీ/పు) కావలెను. పెట్టుబడి లేకుండా మంచి ఆదాయం & స్పెషల్ ఇన్సెంటివ్స్. ఫోన్: 770 260 4647.

FOR SALE

మెన్ అమ్మబడును ★ **విజయవాడ సూర్యారావుపేటలో** మంచి రన్నింగ్‌లో ఉన్న మెన్ ఫర్నిచర్‌తో సహా అమ్మబడును. ✆ 77805 87106.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified CO. Household Goods Shifting Any Time Any Where. ✆ 97043 64389, 92900 87673.

BUILDING CONSTRUCTION

Raghava Constructions. We do Building contracts on Turn Key Basis for VMC/APCRDA Approvals, Vasthu, Plans, Elevations & Structural Designs ✆ 98851 12999

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సంజయ్‌రామ్ కన్‌స్ట్రక్షన్: అతి తక్కువ ఖర్చు పూర్తి క్వాలిటీతో మీఇంటిని, ఇతర ఏ కట్టడాలైనా కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. లోన్స్, ప్లాన్లు & ఇంటీరియర్స్ వర్క్స్ కలవు. ✆ 90002 17513.

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

సూర్య కన్‌స్ట్రక్షన్స్: ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, మెటీరియల్ కాంట్రాక్ట్ మరియు డెవలప్‌మెంట్ చేయుటకు సంప్రదించండి. ✆ 94402 42092.

WATER PROOFING

Sri Kanakadurga Water Proofing. Slabs, Tanks, Bathrooms, All Leakage Works with Chemical Salve. Ph: 9666223481.

Tarun Slab Leakage Works ★ 25 Yrs. Exp. ★ 5 Yrs. Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works ✆ 94940 02285, 99516 07504.

EDUCATION

TUITIONS

IIT Foundation and Regular Maths tution for 8th, 9th &10th (CBSE), Inter (+1, +2). Also B.Tech, B.Sc and GRE (Maths) at Gunadala. KKR. 98858 83128.

SPOKEN HINDI

Learn Online / Offline Spoken Hindi / English & French within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456.

HOME TUITIONS

C.K.R (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ Olympaids, ఇంటర్ MPC, BiPC, EAMCET, Neet మెయిన్స్, IIT అడ్వాన్స్, ఆల్ ట్యూటర్ కావలెన్నా సంప్ర॥ ✆ 94924 83175, 89853 57002.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech, CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా. ✆ 92900 05677, 74165 35749.

DISTANCE EDUCATION

ఆంధ్రా యూనివర్సిటీ (డిస్టెన్స్ మోడ్) డిగ్రీ, పీజీ ఆల్ గ్రూప్స్ శ్రీసుగుణ అకాడమీ, లబ్బీపేట, VJA ✆ 92904 36591. ప్రాక్టికల్ & ఎగ్జామ్స్ సెంటర్ : శ్రీ సుగుణ డిగ్రీ కాలేజ్, కలిదిండి, కృష్ణాజిల్లా.

FINANCIAL SERVICES

హాస్పిటల్ కన్‌స్ట్రక్షన్స్ కొరకు రూపాయి వడ్డీకి కోటి రూపాయలు లోన్ కావలెను. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 86394 43266.

100 % సెక్యూరిటీతో ప్రతి నెల ఆదాయము తీసుకునే విధంగా ప్రాపర్టీస్ మీద ఇన్వెస్ట్‌మెంట్ చేయువారు కావలెను. విక్రమ్ ఫైనాన్షియల్స్, హోమ్, మార్టిగేజ్ లోన్స్ చేయబడును. ✆ 93966 37779.

మీ ఇళ్లు, బిల్డింగ్స్, కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ.1వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో వున్ననూ విడిపించబడును. ✆ 83099 11995, 93904 35013.

HOME NEEDS

PEST CONTROL

Priyanka Pest: 25 Yrs. Exp. 5 Yrs. Warranty Smell Less Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

Tarun Pest ★25 Yrs. Exp. 5 Yrs. Waranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest and Other Insects Control) ✆ 94940 02285, 99516 07504.

శివపార్వతి పెస్ట్‌కంట్రోల్ & వాటర్ ప్రూఫింగ్ వర్క్స్ ★ 30 సం॥ అనుభవజ్ఞులచే చెదల నివారణ, స్లాబ్, బాత్‌రూమ్ లీకేజీలు, టైల్స్ వర్క్స్, పెయింటింగ్ వర్క్స్ చేయబడును. ✆ 96188 79955.

శివ పెస్ట్ కంట్రోల్ కొత్తగా కట్టబోయే ఇంటికి చెదలు రాకుండా, పాత ఇంటికి చెదలు, బొద్దింకలు, నిర్మూలనకు యాంటీ కరోనా శానిటైజర్ స్ప్రే కోసం సంప్ర॥ 77024 87195, 93955 32359.

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్ విజయవాడ. వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్నవారికి) అన్నిరకముల సేవలు 24గం॥లు చేయడానికి కేర్‌టేకర్స్‌ను, నర్సులను మీ ఇంటి వద్దకు పంపబడును. అమౌంట్: 18,000 to 19,000/- ✆ 99856 48484, 99856 49494

నెస్ట్ కేర్ హోమ్ వృద్ధాశ్రమము కానూరు, విజయవాడ. సంప్రదించండి 98483 40496, 73866 20496.

పున్నయ్య గారి ఓల్డ్ ఏజ్ హోమ్: వృద్ధులను, బెడ్ పేషెంట్ లను చేర్చుకొనబడును. ఇంటి వాతావరణంతో కూడిన వృద్ధాశ్రమం. ✆ 94941 79779/ 63027 93978.

వృద్ధాశ్రమం
శ్రీ వేంకటాద్రి వయోవృద్ధుల ఆశ్రమం, వెలగలేరు గ్రామం జి.కొండూరు మండలంలో చేరదలచినవారు సంప్రదించండి.
✆ 9848691799

అన్నపూర్ణ హోమ్‌కేర్ & ఓల్డ్ ఏజ్ హోమ్స్ 24/7 మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్లను, ఇంటి/వంట పని వాళ్ళను పంపగలము. విశాలమైన వాతావరణంలో వృద్ధాశ్రమం కూడా కలదు. ✆ 99481 64393.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

CHANGE OF NAME
I, **VENKATA NAGA RATNAM YEGATELE** (old name), w/o Yegatele Panduranganayakulu R/o 8-84B Maldhar peta Nadigadda, Nandyal, Kurnool, AP have changed my name to **VENKATA NAGA RATNA YEGATELE** (New name), W/o Yegatele Panduranganayakulu vide affidavit attested by Bulla Ramesh Babu.

REAL ESTATE

2500 చ॥గ॥లు డెవలప్‌మెంట్‌కి
విజయవాడ పటమట
NTR సర్కిల్‌కి దగ్గరగా రామలింగేశ్వరనగర్‌లో
Whatsapp Call Only
+91609 06566

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజ మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్ఎస్టేట్. 73823 96677.

AP రాజధానిలో కమర్షియల్ స్థలం గజం 23 వేలు, మంగళగిరిలో గజం 14 వేలు, కమర్షియల్ 30 లక్షలు, 15 వేలు రెంటు, గుంటూరులో గజం 23 వేలు కమర్షియల్ 41 వేలు. Ph: 96035 30555.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

కానూరులో 200, 336 చ॥గ, బెంజి సర్కిల్‌లో 400, 282 చ॥గ, ఆయుష్ హస్పిటల్ దగ్గర 200, 315, 417 చ॥గ ప్లాట్లు. అమరావతిలో రెసిడెన్షియల్, కమర్షియల్ పూలింగ్ ప్లాట్లు కలవు. ✆ 88851 00666.

గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల, పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్స్, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలిచిన వారు సంప్రదించండి. ✆ 92469 61688.

కంకిపాడు పరిసర ప్రాంతాల్లో పొలాలు, ఇళ్ళ మధ్యలో వెంచర్‌లలో ఖాళీస్థలాలు, బిల్డింగ్‌లు కొనబడును. Contact: 93472 64298.

FLAT FOR SALE

KANURU

Ready to move 3BHK Flat for Sale. 5th Floor, W/F. Opp. VR Sidhardtha University. ✆ 99853 45700 / 98496 76558.

3 BHK Flat for Sale @ Vijayalakshmi Towers-1, Pent house Opp. APSRTC Depo, Autonagar, VJA. Ph: 6301055574 (Pavan)

కానూరు కెనడీస్కూల్ ఎదురుగా 3BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ॥ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

Ready to Occupy, SR ప్యారడైజ్, విజయవాడ - కానూరు - మురళీనగర్ మెయిన్ రోడ్‌లో 2&3BHK ప్రీమియం ఫ్లాట్స్, బెంజిసర్కిల్‌కి 5KM, NTR హెల్త్‌యూనివర్సిటీకి 2KM, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. ✆ 82977 01800.

కానూరు PVP సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ వెనుక తిరుమల క్యాస్టిల్, 2nd ఫ్లోర్ 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 98481 46308, 92907 26757.

కానూరు షామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర, వారధి రెసిడెన్సీలో F.No:402 గల 3 BHK ఫ్లాట్, ఈస్ట్ ఫేస్, అన్నివసతులతో అమ్మకానికి కలదు. ✆ 81218 85555.

PENAMALURU

గృహప్రవేశంకు సిద్ధముగా విజయవాడ, పెనమలూరులో, MRO ఆఫీస్ వద్ద New DLX 2 BHK (1346 S.Ft) ఫ్లాట్స్- Bank Loan సౌకర్యాలతో 43 లక్షలు. ✆ 97014 83087.

CURRENCY NAGAR

విజయవాడ, కరెన్సీనగర్‌లో, కనకదుర్గనగర్ కాలనీ, రోడ్డు No-2 లో సీతారామస్వామి క్లైజన్ రెసిడెన్సీలో 3 BHK (1850 S.Ft) Flat అమ్మకం. 7 Yrs Old., ఫ్లాట్ - 401. ✆ 80083 48560/ 98493 20848.

4 BHK కరెన్సీనగర్, కేతినేని వారి వీధిలో అమృత్ రెసిడెన్సీ నందు ఫ్లోరుకు ఒక ఫ్లాట్ గల 5 ఫ్లోరులలో 5 వ ఫ్లోరు మాత్రమే అమ్మకం. (S.Ft. 2200, UDS 65 గ॥లు) మాడ్యులర్ కిచెన్, ఫర్నిషింగ్‌తో గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్న ఫ్లాటు అమ్మకం. ✆ 98481 10102, 98491 64444.

RAMAVARAPPADU

రామవరప్పాడు SLV Villas ప్రక్కన R.R. Infra Right Way Homes అపార్ట్‌మెంట్ 2nd ఫ్లోర్ E/F 1782 S.Ft. గల 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 97037 29999.

2 BHK, E/F, 1st Floor in Group House 700 S.Ft., Semi Furnished Apartment (34 Sq. Yards) at Ramavarappadu @ 27 Lakhs. Contact: 93905 15052.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, సూర్యోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

తాడేపల్లి / AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ S.Ft 3,100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

GENERAL

Brindavan Colony beside Siris Rajus House, Spacious Deluxe 3BHK 2285 Sft., E/F Flat 3rd Floor (Rate 1.8 Cr.) Ready to Occupy. ✆ 9440304304.

4BHK Ready to Occupy Luxury Flats for Sale at Vijayacon Square Gurunanak Nagar Colony, Behind Ushodaya. ✆ 94404 96840, 63037 51835.

Vijayawada, Madhuranagar: E/F, 2BHK (1120 S.Ft) Flat Sale. 1st Floor, Wooden TV Unit, Wardrobes & Modular Kitchen Etc. ✆ 98198 38431.

Ravuri Vista New 3BHK Appartments for Sale at Side Street of NAC Kalyana Mandapam. ✆ 88850 99038.

For Sale New Appartments Floor Wise 2675 Sq. Feet 4BHK at Old Malaria Street, Side Street of SRR College. ✆ 98482 99038.

3 LUXURY FLATS FOR SALE @ TADEPALLI
SITE 1477 YARDS
TOTAL FLATS 10 ONLY
EACH FLAT 4260 Sq.FEETS
UDS 137 YARDS
(Incloud 3 car parkings)
20x15 BED ROOMS 4
10X16 &10x8 BATH ROOMS 4
20x15 KITCHAN
20x15 DINNING
20x15 DRAWING HALL
20x10 HOME THEATER
63x17 LIVEING HALL
Prime Locality
Beside SIT Office
Prathuru Road, Tadepalli
available gn-fab DOORS & WINDOWS
92464 95788 / 99

VJA, మొఘల్‌రాజపురం VP సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ప్రక్కన రఘురామ స్ట్రీట్‌లో శ్రీసాయి అపార్ట్‌మెంట్స్ నందు GF-3 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 99123 41163, 88976 23332.

రూ. 24 లక్షలకే న్యూ 2BHK ఫ్లాట్స్ ఫర్‌సేల్ ఏలూరు, సత్రంపాడులో నార్త్, ఈస్ట్ ఫేసింగ్ రెడీటూ ఆక్యూపై. POP సీలింగ్. శ్రీచాంద్ రెసిడెన్సీ ✆ 96761 22957.

2 BHK Flat అమ్మకం. మైమార్ట్ ప్రక్కరోడ్, బల్లెంవారి వీధి (మహానాడు రోడ్‌కి దగ్గరలో) St. Anns స్కూల్‌రోడ్ వసతి క్లాసిక్, 3rd ఫ్లోర్‌లో 2BHK 1200 S.Ft కబోర్డ్స్‌తో అమ్మకం. (3 బాల్కనీస్ రోడ్ ఫేస్). ✆ 98484 76499.

3 BHK డీలక్స్ ఫ్లాట్స్ 1450 Sft. గృహప్రవేశానికి సిద్ధంగా విజయవాడ అయోధ్యనగర్ సాయిబాబాగుడి రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 99590 10777.

VJA, మధురానగర్, గద్దెవారి పొలాలు ప్రక్కన వినాయకనగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా వున్న 2B/R ఫ్లాట్స్ (1008 చ॥అ॥) ఈస్ట్ - నార్త్ ఫేసింగ్ తో అమ్మకం. ✆ 92962 05727.

పెనమలూరులో ఇండిపెండెంట్ హౌస్‌లో ఉన్న 2 BHK ఫ్లాట్ + 1 పోర్షన్ 22 లక్షలకు అమ్మబడును. పోరంకిలో 3 BHK ఫ్లాట్ 60 లక్షలు, తాడిగడపలో 3 BHK ఫ్లాట్ 65 లక్షలకు అమ్మకం. ✆ 93464 82022, 92464 82022.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌకర్యములతో గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఉన్న నార్త్ & ఈస్ట్ ఫేసింగ్ 3BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 93946 26067/ 94903 53541.

విజయవాడ బందరురోడ్డు, Y.V. రావు హాస్పిటల్ దగ్గర, విష్ణువర్ధనరావు వీధిలో, కోడూరు రెసిడెన్సీ నందు, 3rd ఫ్లోర్‌లో, వెస్ట్‌ఫేస్, కార్నర్ ఫ్లాట్, మంచిగాలి, వెలుతురు సౌకర్యంతో 2 B/R సెమీఫర్నిష్డ్ ఫ్లాట్ (945 S.Ft.) కార్నర్, కార్ పార్కింగ్‌తో అమ్మబడును. ✆ 73306 69565, 79957 91488.

విజయవాడ, బందరు రోడ్డుకు దగ్గరలో, DV మేనర్ దగ్గర, DV ఫుడ్ ప్లాజా వెనుక స్మితా టవర్స్ 2nd ఫ్లోర్‌లో తూర్పు ఫేసింగ్, ఫుల్లీ ఫర్నిష్డ్ 3BHK (1250 S.Ft.) ఫ్లాట్ అమ్మకం. ✆ 81426 68666.

కరెన్సీనగర్, 7వ లైన్ నుండి రామవరప్పాడులో ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3BHK లగ్జరీ ఫ్లాట్ ఈస్ట్ - వెస్ట్ 2 రోడ్లతో గృహప్రవేశమునకు సిద్ధముగా వున్నది. ✆ 98485 98331.

1256 Sft. 2BHK 3rd Flr., West Facing with Car Parking at Penamaluru, Vijayawada for Sale. Direct Parties only. Ph.: 9951904721.

FLAT FOR SALE
విజయవాడ ఆయుష్ హాస్పిటల్ దగ్గర **వసంత నివాస్** అపార్ట్‌మెంట్‌లో 2 BHK 3rd ఫ్లోర్ 1175 చ॥అ॥ తూర్పు ఫేసింగ్ లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకము
✆ 94927 11449

Indira Towers in Vijayawada Next to Amrican Hospital 3 BHK Flat 1700 Sft, 4th Floor 100% Vasthu, 4 Balconies Lift Car park. ✆ 8897375017.

Fortune Homeland 3BHK Luxury Flat in Gated Community 1980 Sq.Ft. with Car Parking, Trendset Meadows, Madhura Nagar, VJA. ✆ 98481 54222

3BHK 1800 Sq.ft New Luxury Flats at Vijaya Lakshmi Colony Mahanadu Road with Wood Work and all Amenities. ✆ 94405 28023.

2 BHK Furnished Flat for Sale, 1000 S.Ft., E/F, With Car Parking. UDS/ 35 Yards at Ayyappa Nagar, VJA-7 Siva Shakthi Residency. ✆ 78426 32645, 83901 78359.

VJA, Eluru Road, BSNL Near Maruti Nagar, Sri Ramulu Street, Lane BP Bunk, 2 BHK (850 S.Ft.) Flat Sale. 2nd floor, UDS 50 Sq. yards. ✆ 98851 12999.

3BHK (1425 S.Ft.) Flat No. A1, 1st Floor, in Savvy Apartments at 12th Road Corner, Bharathi Nagar is for Sale. ✆ 94944 96688.

2BHK -39 Lakhs, 3BHK -58Lakhs ఫ్లాట్స్ AT- సెమిగేటెడ్ కమ్యూనిటీ నందు. 1170 S.Ft., & 1560 S.Ft., ఈడ్పుగల్లు, విజయవాడ - మచిలీపట్నం హైవేకు అతి సమీపముగా కలవు. ✆ 94944 76303, 98480 55344.

FLAT For SALE
2, 3 & 4 BHK Flats For Sale in Gated Community in Prime Area of Vijayawada
Ready to Occupy
✆ 86391 23768
98481 51310

3 BHK ఇండివిడ్యువల్ లగ్జరీ ఫ్లాట్ (CRDA) Ready to Occupy బందరురోడ్డు టైం హాస్పిటల్ వెనుక వరలక్ష్మీపురంలో (బ్యాంక్ లోన్‌తో) ✆ 76719 22845.

గృహప్రవేశమునకు సిద్ధముగా 2 BHK & 3BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్ లో, నేషనల్ హైవేకి 100. మీ దూరంలో ఎకరం స్థలంలో 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్టుమెంట్ నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ॥ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

3BHK 1850 Sq ft ఫుల్లీ ఫర్నిష్డ్ లగ్జరీయస్ ఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై ప్రైమ్ లొకేషన్, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీనగర్. ✆ 90524 13111, 93901 11339.

ఆయుష్ వెనుక రత్నదీప్ రోడ్ బాయన బాబూజీ వీధిలో నారాయణ స్కూల్ దగ్గర APACE కమ్యూనిటీ నందు 3వ మరియు 5వ ఫ్లోర్‌లో 3 BHK - 1700 S.Ft. ఫ్లాట్లు అమ్మకం. Ph. 95004 66006.

యనమలకుదురు, రామలింగేశ్వరనగర్‌లో GK Towers, Flat No-2. బ్యాంకువారు ద్వారా అమ్మకమునకు కలదు. ✆ 9550195135, 9959831538.

3 BHK, 1250 Sq.Ft. ఫ్లాట్స్, కబోర్డ్స్, ఫాల్స్ సీలింగ్, కారు పార్కింగ్‌తో తాడిగడప ఊళ్ళో చెరువు దగ్గర గణేష్ రెసిడెన్సీ నందు (2nd & 3rd ఫ్లోర్స్) అమ్మకం. 40 లక్షలు. ✆ 95334 30709.

ప్రసాదంపాడులోని వికాస్ పబ్లిక్ స్కూల్ ఎదురు సందులో 2BHK ఫ్లాట్, కారు పార్కింగ్‌తో అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 93927 08230, 99088 74037.

హిమాలయ బిల్డర్స్. కానూరు మన కళ్యాణ మండపం దగ్గర, 3rd ఫ్లోర్‌లో, న్యూ 3BHK ఫ్లాట్ (1938 Sft.) గృహప్రవేశమునకు సిద్ధముగా కలదు. డెవలప్‌మెంట్‌కు సైట్స్ కావలెను. ✆ 99483 64836.

విజయవాడ, సిద్ధార్థ నగర్, SBI కాలనీ-2లో, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ (2450 S.Ft.) ★ భారతీనగర్‌లో 3500 S.Ft. సూపర్ డీలక్స్ ఫ్లాట్, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94406 61789.

